నవతెలంగాణ
వరంగల్
శుక్రవారం డిసెంబర్ 20, 2024



పుస్తెలతాడు దొంగలించిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కిరాణం షాప్‌లో సిగరెట్ కొనుక్కొని చిల్లర ఇచ్చే క్రమంలో మహిళా ముఖంపై కారంచల్లి ఆమె మెడలోని పుస్తెలతాడును దొంగలించి పారిపోయిన వ్యక్తిని ఏనుమాముల పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఏనుమాముల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మామునూరు ఏసిపి తిరుపతి నిందితుడి వివరాలను వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హుకుం సింగ్‌లోది (23)క్యాలిక్యులేటర్లు రిపేర్ చేసే నెపంతో షాపులను, కిరాణం దుకాణాలను రెక్కి చేసుకొని ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ దొంగతనాలు చేస్తుంటాడు. రెండు నెలల క్రితం సిద్దిపేటలో రూమ్ కిరాయి కావాలనే నెపంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలి మెడలో నుంచి చైన్ దొంగలించి పారిపోయాడు. ఇదే క్రమంలో ఈనెల 10న ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ-2లో కిరణం షాపులో కొండపర్తి సుమలత అనే మహిళ ఒంటరిగా ఉండడాన్ని గమనించి సిగరెట్ కావాలని అడిగి చిల్లర ఇచ్చే క్రమంలో మహిళా ముఖంపై కారం పొడి చల్లి ఆమె మెడలోని రెండున్నర తులాల పుస్తెలతాడును గుంజుకుని పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏనుమాముల పోలీసులు బుధవారం నిందితుడు హుకుం సింగ్‌లోదిని చాకచక్యంగా పట్టుకుని మహిళా మెడలో దొంగలించిన రెండున్నర తులాల పుస్తెలతాడును రికవరీ చేసినట్లు ఏసిపి తిరుపతి తెలిపారు. కాగా నిందితుడిని పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏనుమాముల సీఐ రాఘవేందర్ ఎస్సై పోగుల శ్రీకాంత్ మరియు సిబ్బందిని ఏసిపి తిరుపతి అభినందించారు.



సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకం గా నిర్వ హించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానా జీ వాకడే అన్నారు.నగర పరిధి 17 వ డివిజన్ ఆదర్శ కాలనీలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వే తీరును కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న తరుణంలో వాస్తవ సమాచారం నమోదు చేయాలని, అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాలతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని రేషన్ కార్డులో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేయాలని 12వ వార్డు కౌన్సిలర్ ఎండీ. పాషా కోరారు. గురువారం ఆర్డీవోకు మైనార్టీ మహిళలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పాషా మాట్లాడుతూ క్రిందటి ఏడాది అక్టోబర్ లో ఆన్ లైన్ ద్వారా కుట్టు మిషన్ ల కోసం దరఖాస్తులు చేయగా 100 మంది లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేశారని అన్నారు. ఇందులో కొంతమంది లబ్ధిదారులకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ రావడంతో ఎలక్షన్ తర్వాత ఇస్తామని కార్పొరేషన్ అధికారులు చెప్పారన్నారు. మంజూరైన కుట్టు మిషన్ లను పంపిణీ చేయాలని అధికారులను పలుమార్లు కోరగా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ వస్తున్నారని తెలిపారు. వెంటనే లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి జీవనోపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ డిస్టిక్ ప్రెసిడెంట్ ఎండీ.నహీముద్దీన్ మాజీ కో ఆప్షన్ చాంద్‌పాషా, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో కాంగ్రెస్ నాయకుల సందర్శన

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం కాంగ్రెస్ నాయకులు ఆకస్మికంగా సందర్శించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి కమ్మ గోని ప్రభాకర్‌గౌడ్, వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న వసతులపై డాక్టర్లను, రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రజలకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి, వారి మన్ననలు పొందాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూల్ల రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, మహిళా నాయకులు పాక సుజాత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలి

-వినతి పత్రం అందించిన కార్మికులు

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లా డుతూ.. గ్రామపంచాయతీలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు పచ్చదనంగా ఉంటేనే ప్రభుత్వం పచ్చదనంగా ఉంటుందని ఉద్దేశంతో అధికారులు సూచించిన విధంగా అనేక పనులు గ్రామస్థాయిలో చేస్తున్నామని తెలియజేశారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు జీవో 51ని రద్దు చేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు యాకూబి, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-వరంగల్



శివనగర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో విద్యార్థులకు గురువారం సిన్సినాటి మిత్ర బృందం తరఫున పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు 50ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూస నరేంద్రస్వామి మాట్లాడుతూ ఈ ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, దీని ద్వారా మంచి మార్కులు, జిపిఏ సాధించడానికి విద్యార్థులకు తోడ్పడుతాయని తెలిపారు. ఆల్‌ఇన్‌వల్ పుస్తకాలను అందజేసిన సిన్సినాటి మిత్ర బృందానికి, వాటికి సహకరించిన రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి తిరుపతి, ఎస్ లక్ష్మీనారాయణ, ఎన్ శ్రీనివాస్ , పి.రంగాచారి,ఎస్ కవిత, జే అంజయ్య, కే సుజాత ధనలక్ష్మి సుహాసిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

డీఎంహెచ్ఓ కార్యాలయం వంటావార్పు

కార్యాలయం ఎదుట నిద్రపోతూ వినూత్న నిరసన

నవతెలంగాణ-వరంగల్



వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ. ఎఎన్. ఎంలు, ఆర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వరంగల్‌లోని డిఎంహెచ్ఓ కార్యాలయాల ముందు 48గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా వంటా వార్పు చేసి కార్యాలయం ముందు నిద్రపోతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ,వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో 24 ఏండ్లుగా పని చేస్తున్న ఏ.ఎన్.ఎంలను రెగ్యులర్ చేయకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం 2023ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండా రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని అన్నారు. రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్రవ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా జరుగుతున్నట్లు యాద నాయక్ తెలిపారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్,శ్రీనివాస్, సుజాత,సరోజ చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి ఎమ్మెల్యే దొంతితోనే సాధ్యం

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట పట్టణ అభివద్ధి సాధ్యమని 19వ వార్డు కౌన్సిలర్ టీపీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. గురువారం పట్టణంలోని 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. టీయుఎఫ్ఐడీసీ నిధుల ద్వారా 1.60 కోట్ల తో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టణంలో కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు శరవేగవంతంగా కొన సాగుతున్నాయని అన్నారు. వార్డులో ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివద్ధికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద-సాంబయ్య, ఓర్సు అంజలీ-అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య, కోడిజుట్టు చంద్రమౌళి, మహాదేవని జగదీష్, మహాదేవని రాజ్ వీర్, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా, అందె అశోక్, అమీర్, కొలువుల శివ, అందె రంజిత్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంచుకోవాలి

- మామునూరు ఏసిపి తిరుపతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మామునూరు ఏసిపి తిరుపతి పిలుపునిచ్చారు. గురువారం మూడవ డివిజన్ పైడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి ముఖ్యమంత్రి కప్-2024 హ్యాండ్ బాల్ పోటీలకు ఏసీపీ తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. క్రీడల వల్ల శారీరక, మానసిక ధృఢత్వం లభించడంతోపాటు స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఆటలలో గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏనుమాముల సీఐ రాఘవేందర్ స్థానిక కార్పొరేటర్ జన్ను శిభారాణి అనిల్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కైలాష్ యాదవ్ పాఠశాల హెచ్ఎం జలజ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ పైడిపల్లి అధ్యక్షుడు బోయిని ఐలయ్య జైజవాన్ జైకిసాన్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి ఇట్యాల శ్రీనివాస్ అధ్యక్షుడు జన్ను కుమారస్వామి ఆర్గనైజర్లు జన్ను స్వామి, గట్టు సంపత్, ఇట్యల మురళి, ఏనబోతుల కిషన్, ఆకుల రంజిత్, రజనీకాంత్, విజయ్ కుమార్, హరీష్, రమేష్, రాకేష్, పాఠశాల పిడిలు పర్వీన్, లక్ష్మీనారాయణ కాంగ్రెస్ నాయకులు లింగం సంపత్, చిలుక రవి కుమార్, జన్ను అనిల్, గట్టు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బావి మోటార్‌కు మరమ్మతులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి బావి మోటారు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా మంచినీటి సరఫరా సకాలం లో అందించాలని గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గురువారం మరమ్మతులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి యాకూబ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాకూబ్ నాయక్ పాల్గొన్నారు.

కార్యదర్శి పని తీరుపై ఎంపీడీవో ఆగ్రహం

నవతెలంగాణ-గీసుకొండ



ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో విధులు సక్రమంగా నిర్వహించకుండా అలసత్వం వహిస్తున్న కార్యదర్శిపై ఎంపీడీవో కృష్ణవేణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో మొత్తం 11897ఇందిరమ్మ ఇంటి సర్వేలు నిర్వహించడానికి 19మంది కార్యదర్శులు సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 1325 మాత్రమే పూర్తి చేశారు. మండలంలోని చిన్న గ్రామ పంచాయతీలలోని కార్యదర్శులు తమ ఇందిరమ్మ ఇంటి సర్వేలను త్వరగతిన పూర్తి చేసుకొని పెద్ద గ్రామ పంచాయతీల సర్వేలకు హాజరవ్వాలని మండల అధికారులు ఆదేశించారు. మైనర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ పనిని త్వరగా పూర్తి చేస్తే మేజర్ గ్రామపంచాయతీలో సర్వేలో పాల్గొనాల్సి వస్తుందని అలసత్వం వహిస్తూ కాలయాపన చేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలకు కార్యదర్శులు లేక ఇన్చార్జిలుగా విధులు నిర్వహి స్తున్నవారు. వారికి వారి గ్రామపంచాయతీతో ఇన్చార్జి గ్రామపంచాయతీలో చేయడం భారంగా మారింది. ఒక్కక్క గ్రామపంచాయితీ కార్యదర్శి సర్వర్ సతయించిన కూడా రోజు వారిగా 60 నుంచి 80 వరకు సర్వేలు పూర్తి చేస్తున్నారు.మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వే పరిశీలనలో భాగంగా గురువారం ఎంపీడీవో కష్ణవేణి అనంతారం గ్రామంలో జరిగే సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. మొత్తం 170ఇంటి సర్వేలు ఉండగా ఇప్పటి వరకు కనీసం 10కూడా చేయని ఆ గ్రామ కార్యదర్శి చింతరంజన్‌పై ఆమె మండిపడ్డారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్యదర్శులు రెండు గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ఇలానే విధుల్లో అలసత్వం వహిస్తే సహించేలేదని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎస్‌బీఐ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

బ్రాంచ్ మేనేజర్ కోరే రమేష్

నవతెలంగాణ-చెన్నారావుపేట



స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా అందించే అన్ని రకాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని నర్సంపేట ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ కోరే రమేష్ అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజలకు అందించే సేవలైన పంట రుణాలు, మార్టిగేజ్ లోన్స్,కిసాన్ రిన్ సమద్ధి,అగ్రి ఎంటర్ప్రైజ్ లోన్స్ తదితర లోన్స్ తీసుకోవచ్చున్నారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీలు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు కూడా రుణాలు పొందాలన్నారు. ఖాతాదారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికి మీ వ్యక్తిగత ఖాతా వివరాలు,వన్ టైం పాస్వర్డ్ చెప్పకూడదని గ్రామ ప్రజలకు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం కప్‌లో ప్రతిభా చాటిన అక్కాతమ్ముడు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ ఓసిటిలో జరుగుతున్న తెలంగాణ సీఎం కప్-2024లో భాగంగా వరంగల్ లేబర్ కాలనీకి చెందిన మీరు పర్వేజ్ హుస్సేన్ కుర్షిత్ బేగంలకు కుమారుడు-కుమార్తె మీర్‌హేజర్ హుస్సేన్, ఉన్నుష్ అమ్రిన్ చిన్నప్పటినుండి క్రీడలపై మక్కువ ఉండటంతో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నారు. వివిధ పలు ప్రాంతాలలో నిర్వహించిన పోటీలలో కూడా తమ ప్రతిభను చాటేందుకు ఒకే ఇంటి రత్నాలుగా షటిల్ క్రీడల్లో రాణించి తమదైన శైలిలో ఆడి రజతం బంగారు పథకాలను సాధించిన ఘన విజయాలు మరెన్నో ఉన్నాయి. వరంగల్ ఓసిటిలో సీఎం కప్‌లో మీర్ హేజర్ హుస్సేన్ అండర్-15 లో బాలుర విభాగంలో సింగిల్ షటిల్, మిక్స్ డు డబుల్ బ్యాడ్మింటన్ లో విజేతగా ఎంపిక య్యారు. మరియం ఉన్నుష్ అమ్రిన్ బాలికల విభాగంలో అండర్-15లో మిక్స్ డబుల్, డబుల్ బ్యాడ్మింటన్‌లో రెండింటిలో మొదటి విజేతగా గెలుపొంది ఓరుగల్లు ప్రతిష్టను తెలంగాణ మొత్తం తెలిసేలా ప్రతిభా చటారు. వారి తల్లిదండ్రులు మీర్ పర్వేజ్ హుస్సేన్ కురుషద్ బేగం ఆనందం వ్యక్త పరిచారు. పిల్లలను చదువుతో పాటు క్రీడారంగంలో కూడా ప్రోత్సహించాలని వారు తెలిపారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

స్థాయిమరచి విమర్శిస్తే ప్రజల చేతిలో గుణపాఠం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజల చేతిలో తిరస్కరణకు గురైన నాయకులు స్థాయి మరచి విమర్శిస్తే ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ హితవుపలికారు. గురువారం ఆయన మాట్లాడుతూ అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం పూటకోపార్టీ మార్చే గంగుల కమలాకర్ మంత్రిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ప్రజాభీష్టం మేరకు పనిచేస్తే వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అని గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న పనులకు ఏడాదిలోనే నిధులు మంజూరుచేశారన్నారు. అక్రమంగా సంపాదించిన సొమ్మును కాపాడుకోవడం కోసం పూటకో పార్టీమారి, గతంలోఅధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రానైట్‌క్వారీల్లో నచ్చిన విధంగా పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వానికి చెల్లించే ఆదాయాన్ని ఎగవేసిన వ్యక్తి విమర్శించినట్లయితే, హుస్నాబాద్ ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని తెలిపారు.

వరంగల్ సీపీని కలిసిన ఎస్ఐ పరమేష్



నవతెలంగాణ-శాయంపేట

పరకాల సబ్‌డివిజన్ పరిధిలోని శాయంపేట పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జక్కుల పరమేష్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లా డుతూ ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగా నిజాయితీతో పనిచేయాలని ఎస్ఐకి సూచించారు.

భూ భారతితో రైతులకు ఎంతో మేలు

నవతెలంగాణ-సుబేదారి

భూభారతి తెలంగాణ రైతులకు ఎంతో మేలుచేస్తుందని ట్రైంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశంలో ప్రవేశ పెట్టి ఆమోదించిన తెలంగాణ భూభారతి భూమిపై హక్కుల రికార్డ్ చట్టం-2024 కొత్త ఆర్‌ఓఆర్ చట్టం రైతులకు చుట్టం అనే నినాదంతో, భూధార్, గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు, చట్టబద్ధ హక్కుల నమోదు, భూ సమశ్యలకు శాశ్వత పరిస్కారం, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పకడ్బందీగా మ్యూటేషన్, భూరికార్డుల సవరణ, భూ హక్కుల కల్పన ద్వారా తెలంగాణ రైతులకు ఎంతో మేలుచేస్తుందని భూసమస్యలు తీరుతాయన్నారు.

ప్రతిభాపరీక్షలో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-కమలాపూర్

హనుమకొండ జిల్లా బయలాజికల్ సైన్స్‌టీచర్స్ ఫోరం నిర్వ జిల్లా స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ లో కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి భరత్ 47/50 మార్కులతో జిల్లా లో మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని అభినందిస్తూ ఇలాగే రాష్ట్రస్థాయిలోను ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు అక్రమంగా గుడుంబా తరలించిన ఒకరిపై కేసు నమోదు చేసిన రిమాండ్‌కు పంపిన సంఘటన ఆత్మకూరులో గురువారం చోటు చేసుకుంది. సిఐ సంతోష్ కథనం ప్రకారం నల్లబెల్లి మండలం నందిగామకు చెందిన ఇస్లావత్ రాజేందర్ పల్సర్ మోటార్ సైకిల్ పై 56 లీటర్ల గుడుంబాను నవంబర్ 6న తరలిస్తుండగా ఆత్మకూరు పోలీసులు వెంబడించగా రాజేందర్ పరారయ్యాడు. రాజేందర్‌ను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఇప్పటి వరకు రాజేందర్ పైన ఆత్మకూరు, ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదైనట్లు సిఐ తెలిపారు.

ఏసీపీని కలిసిన యూత్ కాంగ్రెస్ నేత



నవతెలంగాణ-శాయంపేట

పరకాల ఏసీపీగా చిర్ర సతీష్ బాబు ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు గురువారం మర్యాదపూర్వకంగా ఏసీపీని కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు. అభినందనలు తెలియజేశారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

పరకాల ఏసిపి చిర్ర సుధీర్ బాబును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లెబోయిన సారయ్య, మాజీ సర్పంచ్ అరికిల్ల వీరయ్య, తల్లి దివ్యంగుల అధ్యక్షులు గజ్జి శంకర్, నాయకులు అబ్బోజు చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఓగులాపూర్‌కు చెందిన మన్నెం అనంతరెడ్డి ఇటీవల మతిచెందగా రెడ్డి సంక్షేమ సంఘం దామెర మండల అధ్యక్షుడు మాజీ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కెతిపెల్లి శ్రీధర్‌రెడ్డి మృతికి సంతాపం ప్రకటించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కేతిపెల్లి రాజిరెడ్డి, కిన్నెర రమేష్, కిన్నెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఆలయ మండల పూజ



నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలోని శ్రీ మహాదేవస్వామిఆలయంలో పునః ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం 41 రోజులకు గురువారం మండలపూజ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వచ్చునూరు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ లు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో ఘనంగా మినీక్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట బాపూజీనగర్‌లోని సిద్ధు టెంట్ హౌస్ దగ్గర బీఆర్ఎస జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొనగా పాస్టర్ జాషువా ప్రార్థనచేసి దైవసందేశం చేసిన తరువాత వినయ్ భాస్కర్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ యేసు మార్గంలో ప్రపంచ మానవాళికి రక్షణ సమాధానం ప్రేమ సంతోషం అని యేసుక్రీస్తు చెప్పిన మాటలు, నేనే జీవము నేనే సత్యము నేనే మార్గము అనే మాటలు ఎంతో స్ఫూర్తిదాయకమని క్రైస్తవ కుటుంబ సభ్యులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, బి.ఆర్.యస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, శిరుమల్ల దశరథం, గబ్బేట కరుణ్, 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజు, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, సుంచు కృష్ణ, కాటపురం రాజు, పాలడుగుల రామస్వామి, సుంచు అశోక్, హుస్సేన్, దువ్వ నరేష్, బొల్లికొండ యాదగిరి, ఎండి.సోని, మహుముద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

- ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్



నవతెలంగాణ-సుబేదారి

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. హనుమకొండ కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్‌హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్‌కులాల్లో ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనంకోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్‌అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీకులసంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. అంతకుముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదదేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం సోషల్ వెల్ఫేర్‌శాఖ ఆధ్వర్యంలో షమీమ్‌అక్తర్‌ను సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీకులసంఘాల నాయకులు, ప్రతినిధులు తరలివచ్చారు.

అన్నదాతలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

- ఏఎంసీ చైర్‌పర్సన్ తవుటం ఝాన్సీరాణి



నవతెలంగాణ-కమలాపూర్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తవుటం ఝాన్సీరాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కు మొదటి సారి ఏర్పడిన నూతన పాలకవర్గ మొదటి కార్యవర్గ మా ర్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఝాన్సీరాణి అధ్యక్షతన మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని రైతుల దరిచేర్చేందుకు మార్కెట్ కమిటీ పాలక మండలి కృషి చేస్తుందన్నారు. నూతన పాలక మండలి ఏర్పాటుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలపడంతో పాటు మార్కెట్‌లో నూతన గోదాముల నిర్మాణం, ధాన్యం ఆబో సేందుకు ప్లాట్‌ఫారాలు, సీసీ కెమెరాల తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ సభ్యులు తీర్మాణంచేశారు.అనంత రం మార్కెట్ కమిటీ అధికారులు కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ దేశిని అయిలయ్య, మండల పరిషత్ అభివృద్ధిఅధికారి గుండెబాబు, సింగిల్‌విండోచైర్మన్ పేరాల సంపత్‌రావు, మార్కెట్ కార్యదర్శి రాజు, సూపర్‌వైజర్ యాకయ్య, డైరెక్టర్లు ఉరుసు తిరుపతి, సముద్రాల కృష్ణ, కెత్తే విజయేందర్, చకిలందయాకర్, మిల్కూరి శ్రీనివాస్, ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, జనగాని శివకృష్ణ, యా కూబ్, నెగ్గల లింగయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాయంపేటలో తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

- ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన



నవతెలంగాణ-శాయంపేట

గత మూడునెలలుగా తాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే మంచినీరందించాలని డిమాండ్ చేస్తూ మహిళలు రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలో 6వ వార్డుకు మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయలేదు. కాలనీలోని బావి నుండి డైరెక్ట్ పంపింగ్ ద్వారా కుళాయిల ద్వారా వినియోగించుకోవడానికి నీటిని సరఫరా చేస్తున్నారు. కాలనీవాసులు తాగడానికి మాత్రం ఆరేపల్లి నుండి బోరు ద్వారా గుట్టమీద ట్యాంకుకి సరఫరాచేసే పైప్‌లైన్ ఎయిర్‌వాల్ దగ్గర లీకేజీ నీటిని గత కొన్నేళ్లుగా కాలనీవాసులు పట్టుకొని వినియోగించుకుంటున్నారు. కాలనీవాసుల పరిస్థితిని గమనించిన పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ గత ఆరు నెలల క్రితం అక్కడే కులాయి ఏర్పాటు చేశారు. తాగునీరు పంపింగ్ జరిగినప్పుడల్లా కాలనీవాసులు నీటిని పట్టుకునేవారు. గత ఏడాది నుంచి మోటారు కాలిపోవడం, మరమ్మతులు చేయడంతో నీటి సమస్య తలెత్తింది. మోటారు చెడిపోవడంతో గత3నెలల నుండి నీటిపంపింగ్ పూర్తిగా నిలిచిపోవడంతో రజక కాలనీ వాసులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. దీంతో కాలనీవాసులు తాగునీటి కోసం ఆరేపల్లి కు, శాయంపేటలోని దేవాలయం వద్దనున్న కుళాయి నుండి నీటిని తెచ్చుకుంటు న్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో ఆగ్రహించిన మహిళలు నీలమ్మ, రాజ మణి, సంధ్యారాణి, సునీత, లక్ష్మి, గీత, చంద్రకళ, రజిత, తిలకాంబ, కొత్తపల్లి ర వీందర్, కోమటి రాజశేఖర్, ఉమేష్‌లు గురువారం ఖాళీ బిందెలతో ఎంపీ డీవో కార్యాలయానికి చేరుకొని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు.

అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో ఫణిచంద్రకు అందజేశారు. దీంతో స్పందించిన ఎంపీడీవో కొత్త మోటారు బిగించి తాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శినిఆదేశించారు.

నీటి సరఫరాకు కొత్తమోటర్ కొనుగోలు

శాయంపేట గ్రామంలోని ఆరో వార్డు కాలనీవాసులకు గత మూడు నెలలుగా త్రాగునీటి సమస్య తలెత్తడంతో గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో ఫణిచంద్ర తక్షణమే కొత్త మోటర్ కొనుగోలు చేయాలని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ను ఆదేశించడంతో రూ.40 వేల విలువతో కొత్త మోటారు, పంపు సిస్టం కొనుగోలు చేశారు. శుక్రవారం సిబ్బందితో బోర్ లో మోటార్ బిగించి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని అధికారులు తెలిపారు.

సమస్యపై అధికారులు స్పందించి మోటార్ కొనుగోలు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్ఆర్ఎఫ్ రామానుజన్ గణిత పురస్కార్‌కు డాక్టర్ శ్రీనివాసచారి ఎంపిక

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎస్ఆర్ఎఫ్ రామానుజన్ గణిత పురస్కార్ 2024 కి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస చార్య ఎంపికయ్యారు. అవార్డు ఎంపిక పత్రాన్ని ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వర్ ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్ బృందం, ప్రొఫెసర్ శ్రీనివాస్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రాంబాస్కర్ రాజు, పులి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ మోటే, చిరంజీవి, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బయ్యపల్లిలో ఎస్సీ ఏకసభ్య కమిషన్ పర్యటన



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఎస్సీ ఏకసభ్య కమిషన్ గురువారం మండలంలోని 65వ డివిజన్ సుబ్బయ్యపెల్లి గ్రామంలో పర్యటించారు. ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్తర్‌ఆధ్వర్యంలో ఎస్సీకాలనీ సందర్శించివారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎస్సీల ఉన్నత చదువుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీల్లో ఉన్నటువంటి ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఎంతవరకు అనుభవించారనే దానిపై క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాకుండా విద్యా, ఉద్యోగ, సంక్షేమరంగాల్లో ఎంత మేరకు ఎస్సీ కులాలలో అందాయని తెలుసుకోవడం జరిగింది. ప్రజాఅభిప్రాయ సేకరణలో భాగంగా గ్రామంలోని ఎన్ని ఎస్సీ ఉప కులాలు, ఎంతమంది ఉద్యోగులున్నారని తెలుసుకున్నారు.

మాదిగ కులస్తులతో మాట్లాడిన కమిషన్ ....

గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారితో కమిషన్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఎస్సీలలోని 59 కులాలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడు జడ్జిమెంట్ ఆధారంగా ఎస్సీల జనాభాను దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు మాట్లాడుతూ ఎంబీఏ, పిహెచ్‌డీ, ఇంజనీరింగ్ చదివిన తమకు రిజర్వేషన్ ఫలాలు అందడంలేదని కమిషన్‌కు విన్నవించుకున్నారు.

గోసంగి కులస్తులతో మాట్లాడిన చైర్మన్ ...

గ్రామంలో గోసంగి కులానికి చెందిన నిరుద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు తాము మాలఉపకులానికి చెందిన గోసంగి కులమునకు చెందిన వారమని, తమ జనాభా నిష్పత్తి ప్రకారం తమ వాటా ప్రకారం తమకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో దక్కేవిధంగా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాలరాజు, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి మాదిగ, గోసంగి కులం రాష్ట్ర అధ్యక్షులు చుంచు మల్లయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు పుట్ట బిక్షపతి మాదిగ, రాజారపు బిక్షపతిమాదిగ, నందిపాక అరవింద్‌మాదిగ,కాంగ్రెస్ నాయకులు పుట్ట సురేందర్, పుట్ట శ్రీకాంత్‌మాదిగ, సందెల కొర్నెల్, చుంచు సదానందం, వసుకుల చిరంజీవి, ఆర్‌పీ చుంచు విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలంటే అరెస్టులా ?

- జీఎంపీస్ మండల అధ్యక్షుడు దయాకర్



నవతెలంగాణ-ఐనవోలు

సమస్యలను పరిష్కరించాలంటే అరెస్టు చేస్తారా? అని జీఎంపీఎస్ మండలం అధ్యక్షులు పిడుగు దయాకర్ ప్రశ్నించారు. గొర్ల కాపర్లు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేందుకు బయలుదేరిన గొర్ల కాపరులను అరెస్టు చేసి నిర్బంధించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొర్ల కాపరులకు రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చినహామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు చలోహైదరాబాద్ ఇందిరాపార్క్ ముందు జరుగు ధర్నా సందర్భంగా బయలుదేరిన వారిని అరెస్టు చేయడం సరికాదని మండిపడ్డారు. సమస్యల పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టినగతేపడుతుందని హెచ్చరించారు. పోలీసులు జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల చిన్న రాజు, పిడుగు యాకయ్య, కావటి బజ్జెల్, కొలసంపత్ లను అరెస్టు చేశారు.

పిల్లలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఊరుగొండ జెడ్పీహెచ్ఎస్‌లో బాలలనేస్తం చైల్డ్‌లైఫ్ లైన్‌పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎస్ఐ కొంక అశోక్ హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే 1098 గాని సంబంధిత పోలీసులకు సమాచారము అందించాలని కోరారు. విద్యార్థులు ముఖ్యంగా సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ టి యు ఇన్చార్జి వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, 10 98 నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సకలజనులకు మార్గదర్శి భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్











నవతెలంగాణ-దామెర/శాయంపేట

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. దామెర, శాయంపేట మండల కేంద్రాల్లో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలుఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని పార్లమెంటులో బీఆర్.అంబేద్కర్‌ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడిన తీరు సరైంది కాదని, ఒంటి నిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్‌ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు. దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఇలా అనేకరకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్‌ని 'స్మరించడం' ఏ నేరం కిందికి వస్తుందో అమిత్‌షా రుజువు చేయాలన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి, మండల నాయకులు ఇమ్మడి తేజ్‌పాల్, సాధంసాయికృష్ణ, బండి రాజకుమార్, కే.నాగచైతన్య, బి.శివకుమార్, విష్ణువర్ధన్, సాయికుమార్ వర్షిత్, సురేష్, తుషార్ పాల్గొన్నారు. శాయంపేటలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లెబోయిన అభి,సహాయకార్యదర్శి దాసరి ఉమేష్‌లు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి వర్గం బర్తరఫ్ చేయాలి

హనుమకొండ చౌరస్తా : భారత దేశ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబే ద్కర్ అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే కేం ద్ర మంత్రి మండలి నుంచి భర్తరఫ్ చేయాలని జిల్లా కాంగ్రెస్ పా ర్టీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ర్యాలీగా సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షామీదచట్టపైరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీవర్గీకరణ ఛైర్మన్ షమి మక్తర్ అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా క్షమాపణ చెప్పాలి : డీబీఎఫ్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, డిబీఎఫ్ నాయకులు మోరే ఐలయ్య, మాట్ల మురళి, అమ్ముల అశోక్, పోలేపాక మల్లే శం,కొలిపాక రమేష్, గొడిశాల హరినాథ్, ప్రముఖ గాయకులు గిద్దె రాంనర్సయ్య, గోల్కొండ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : పార్లమెంటులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడడం హేయమైనచర్య అని అంబేద్కర్ జేఏసీ నాయకులు అన్నారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ సంఘ, జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చే రోడ్డుపై నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ దేగల సారయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ కవ్వా లక్ష్మారెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్పియాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ సంవిదాన్‌పై చర్చ జరుగుతున్న సమయంలో భాజపా కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా ప్రపంచ మేధావి నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ను వక్రికరిస్తూ,హేళన చేస్తూ,సభలో హిందూత్వాన్ని పెంపొందించే దిశగా మాట్లాడటం సిగ్గు చేటని, మనువాధి అయిన అమీత్ షా పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమీత్ షా కు,భాజపా కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, సీనియర్ అంబేద్కర్ వాధి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సందెల రవిందర్, యస్.సంపత్,మహేష్, రవిందర్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి గురువారం ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. పద్మనాభ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాదివ్య పడిపూజ - మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎద్దు పొడిచి జీపీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎద్దు పొడిచి ప్రమాదవశాత్తు జీపీ కార్మికుడు మృతిచెందిన సంఘటన గణపురం మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. తోటి జీపీ కార్మికులు తెలిపిన కథనం ప్రకారం... ఎడ్లపల్లి గ్రామానికి చెందిన జీపీ కార్మికుడు గుర్రం సమ్మయ్య(60) డంపింగ్ యార్డ్ పనులు చేస్తున్నాడు. అయితే పనులు ముగించుకొని ట్రాక్టర్ దిగి ఇంటికి వెళుతున్న క్రమంలో ఎద్దు పొడిచింది. దీంతో తీవ్ర రక్త స్రావానికి గురై అక్కడికక్కడే గ్రామపంచాయతీ ఆవరణలో మరణించాడు. మృతిచెందినజీపీ కార్మికుని కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని తోటి కార్మికులు వేడుకొన్నారు.



మృతుడు గుర్రం సమ్మయ్య (ఫైల్ ఫోటో)

గ్రంథాలయ నూతన భవన నిర్మాణం ఎప్పుడో ?

- 38 ఏండ్లు గడుస్తున్నా కొత్త భవనం లేదు !
- స్థలం ఉన్నా.. నిధులు కేటాయించడంలో విఫలం
- గ్రామపంచాయతీ ఆవరణే దిక్కు... పాఠకులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలోని గ్రంథాలయానికి నూతన భవనం లేక ఏళ్లు గడుస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం విజ్ఞానులకు శాపంగా మారిందని పాఠకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా గ్రంథాలయాలపై చిన్నచూపు చూస్తున్నారని విద్యావంతులు, పాఠకులు పేర్కొంటున్నారు. సుమారు 38 సంవత్సరాల క్రితం చిట్యాల మండల కేంద్రంలో గ్రంథాలయం ప్రారంభించారు. అప్పటి నుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీ, సంబంధించిన భవనంలోనే గ్రంథాలయం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఆవరణలో పాటకులు చదివేందుకు అనువుగా లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో అయితే మరితం తిప్పలు తప్పడం లేదని పాఠకులు వాపోతున్నారు. గతంలో గ్రంథాలయం కోసం ఈ ప్రాంత వ్యక్తి ఆయన బీరవోలు మహేష్ రెడ్డి గ్రంథాలయం కోసం భూమి కూడా దానం చేశారు. కానీ నూతన భవనం నిర్మించడానికి పాలకులు విఫలమయ్యారని విద్యావంతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నియోజవర్గ ఎమ్మెల్యే స్పం దించి మండల కేంద్రానికి నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని వేడుకుంటున్నారు.

నిధులు కేటాయించాలి



38 ఏండ్ల క్రితం చిట్యాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు గ్రంథాలయానికి సొంత భవనం లేక గ్రామ పంచాయతీ సంబంధించిన రూములో గ్రంథాలయంశాఖ కార్యాలయం నిర్వహణ జరుగుతుంది పాఠకులు ఇబ్బందులు పడుతూ గ్రామపంచాయతీ ముందు ఆవరణలో చదువుకుంటున్నారు. చిట్యాల మండలానికి గ్రంథాలయం భవనాన్ని ఏర్పాటు చేయాలని నాయకులు, అధికారులకు పలుమార్లు విన్న వించాం. అయినా నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం లేదు. గ్రంథాలయం కోసం భవన నిర్మాణం కోసం బీరువాలు మహేష్ రెడ్డి రెండు గుంటల స్థలాన్ని దానంగా బహుకరించారు. ఇది జరిగి సుమారు 15 సంవత్సరాలు కావస్తున్నా నేటికి నూతన భవన నిర్మాణం చేపట్టలేదు. నిధులు కేటాయించకపోవడం పాఠకులు ఇబ్బంది పడుతున్నారు.వెంటనే నిధులు కేటాయించి సమస్యను పరిష్కరించాలి.

-చిట్యాలశాఖ గ్రంథాలయ లైబ్రరియన్ గంగాధర శ్రీనివాస్

కృష్ణ కాలనీలోకి డ్రైనేజీ నీరు మళ్ళించొద్దు

- కలెక్టర్ కార్యాలయం ఎదుట కాలనీవాసుల ధర్నా



నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలో కృష్ణకాలనీ లోకి డ్రైనేజీ నీళ్ళు మళ్లించకుండా సమస్యను పరిష్కరించాలని కృష్ణకాలనీవాసులు గురువారం ర్యాలీతో కలెక్టరేట్ ము ట్టడి చేసి కలెక్టరేట్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లా డుతూ ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి ఫోర్ లైన్ రోడ్డు పనులల నిర్మాణంలో భాగంగా ఆర్అండ్‌బి రోడ్డు 3 ఫీట్లు డ్రైనేజ్ నీ కృష్ణకాలనీ -1 ఫీట్లు డ్రైనేజ్‌లో కలపడం వల్ల తమ కాలనీలో కి వరద నీరు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు. తద్వారా తాము ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వర్షాకాలంలో చిన్నమోరి సమస్య వల్లే కాలనీలోకి వరదనీరు భారీగా వచ్చి చేరిందని అన్నారు. ఇప్పుడు ఆర్అండ్‌బి రోడ్డు డ్రైనేజ్ కలపడం వల్ల ఎక్కువ నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్‌ను కలిసి వినతిపత్రం అందిం చారు. కలెక్టర్ స్పందించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోలి రాజిరెడ్డి, తడాకా సుధాకర్, వేల్పూరి సత్య నారాయ ణరావు, భరత్, నవీన్, మోహన్, నరేష్, రమేష్, శంకర్, రాజు, సంపత్, దయాకర్, ఇక్బాల్, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.



సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ - ములుగు

సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని, రాత పరీక్షలు లేకుండా పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ డి మాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో 48గంటల నిరవధిక దీక్ష మొదటి రోజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీరెడ్డి సాంబశివ, ములుగు మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా హాజరై మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఏఎస్ఎంలు పనిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి రాత పరీక్షలు లేకుండా పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని సబ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశంలో రక్షణ కల్పించాలని అన్నారు. కరోనా లాంటి సంక్షేమ కాలంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేసిన ఏఎన్ఎంలను పాలక ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంతవరకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పుల రఘుపతి, గుండెబోయిన రవిగౌడ్, రత్నం ప్రవీణ్, కుర్ర రాజు, జన్ను దేవేందర్, ఏఎన్ఎంలు సమ్మక్క, జమున రాణి, తిరుపతమ్మ, మంజుల, ఉష, కల్పన, జిల్లావ్యాప్తంగా సుమారుగా 50మంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భారత ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

- సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ



నవతెలంగాణ-గోవిందరావుపేట

జమిలి ఎన్నికల పేరుతో మరోసారి కుట్ర లేపి భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ని అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. మండలంలోని పస్రాలో పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సాంబశివ హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మనుధర్మాన్ని అమలు చేయడం కోసం బీజేపీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బీజేపీ కాలరాస్తుందని అంబానీ, ఆదానిలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ఐక్యతను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం పేదరికం పెరిగిందని, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను పౌరుల హక్కులను హరిస్తుందని విమర్శించారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతుందని, జెమిలి ఎన్నికలు కాదని దామాషా ఎన్నికలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు చట్టాలు రద్దుచేసినామని చెప్పి మరోసారి దొడ్డిదారిన రైతు చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నిస్తుందని అన్నారు. ఆందోళన చేస్తున్న రైతులపై లాటిచార్జ్, భాష్పవాయు గోళాలను ప్రయోగించి రైతాంగాన్ని మరోసారి దగా చేయడం కోసం కుట్ర చేస్తుందని విమర్శించారు. భారత ప్రజలకు దిక్సూచిగా ఉండే భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానపరచడం భారతదేశ ప్రజలను అవమానపరిచినట్టేనని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజాస్వామికవాదులు ఐక్యమై మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, రఘుపతి మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు గుండు లెనిన్, క్యాతం సూర్యనారాయణ, కొట్టెం కృష్ణారావు, సామ చంద్రారెడ్డి, కడారి నాగరాజు, వంక నాగేష్, గోపిశెట్టి ఐలయ్య, ఎస్డీ అంజాద్, అంబాల పోషాలు, ముమ్మడి ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా చేయాలి

- స్థానిక తహసీల్దార్ బాధ గిరిబాబు



నవతెలంగాణ -తాడ్వాయి

ఇందిరమ్మ ఇంట్లో సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని స్థానిక తహసీల్దార్ బాధ గిరిబాబు అన్నారు. మండలంలోని మేడారం, నార్లాపూర్, కాల్వపెల్లి, ఊరట్టం గ్రామాలలో జరుగుతున్న ఇదిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఒదిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అసలైన లబ్దాలకు ఇల్లు కేటాయించాలని సూచించారు. అర్హుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళ పథకంలో అర్హులైన వారి కి ఇండ్లు లభించేలా ప్రభుత్వం చేపట్టిన మొబైల్ యాప్ సర్వేను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బా నోతు సునీత, కారోబార్ దెబ్బగట్ల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని గుర్తించి అరికట్టాలి

- రాష్ట్ర ఐఆర్ఎల్ టీం ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి



నవతెలంగాణ-గోవిందరావుపేట

క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి మందులతో వెంటనే నయం చేయాలని తెలంగాణ స్టేట్ అయిఆర్ఎల్ టీం ఏపీడెమియాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి అన్నారు. గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ కేంద్రాలను డాక్టర్ రాజేశ్వరి తనిఖీ చేయడం జరిగింది. నూతనంగా బాధ్యతలు తీసుకున్న జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిని త్వరగా గుర్తించడం మరియు వారికి మందులు ఇచ్చి త్వరగా నయం చేయడం గురించి మాట్లా డారు. ఐఆర్ఎల్ టీంలో డాక్టర్ నవీన్ మైక్రోబయాలజిస్ట్ అనురాధ, దుర్గారావ డిపిపిఓ సమ్మయ్య, ఎస్‌టి ఎస్ రాజు, ఎస్టిఎల్ఎస్ చంద్రమౌళి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం కప్-2024 జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు

నవతెలంగాణ-గణపురం

సీఎం కప్-2024లో భాగంగా జిల్లాస్థాయి సైకిలింగ్ పోటీలు చెల్పూర్ గ్రామంలో భూపాలపల్లి జిల్లా డివైఎస్ఓ సిహెచ్ రఘు గురువారం ప్రారంభించారు. క్రీడలకు స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అధ్యక్షత వహించారు. బాలురకు 10 కిలోమీటర్లు, బాలికలకు ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీచాగంటి ఆనంద్, టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేష్, చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, మాజీ ఎంపీపీ కాబట్టి రజిత రవీందర్, మాజీ ఎంపీటీసీలు మధుకర్, మల్హాల్‌రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మమత, శ్రీలత, సరిత, జ్యోతి, అన్ని పాఠశాలల పిఈటీలు,సైక్లింగ్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

10 లీటర్ల గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ నిషేధిత 10 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మహాదేవపూర్ గ్రామంలో గుడుంబా విక్రయిస్తు న్నారన్న సమాచారం మేరకు గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. అంబటిపెల్లికి చెందిన బండ రమేష్ కిరాణం వద్ద తనిఖీలు నిర్వహించగా 10 లీటర్ల గుడుంబా లభించగా స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ తెలిపారు. ఇలా అక్రమంగా మద్యం, గుడుంబా విక్రయించే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని, కఠిన చర్యలు, కేసులు తప్పవని హెచ్చరిం చారు. నిషేధ గుడుంబా విక్రయిస్తున్న వారి సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద



నవతెలంగాణ-చిట్యాల

బాలింతలు, గర్భిణులు, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసు కోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. గురువారం మండ లంలోని చల్లగరిగే ఒకటి, నాలుగు ఐదవ కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. గర్భిణుల పిల్లల బరువులు, ఎత్తులు చూసి పోషణ స్థాయి వివరాల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని సూచించారు. ప్రసవం అనంతరం ఆరు నెలల వరకు పిల్లలకు ముర్రుపాలు అందించాలని సూచించారు. ఆరు నెలలుదాటిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం తినిపిస్తూ టీకాలు వేయించాలన్నారు. అలాగే సెంటర్‌లో ఉండే పోషకాహార పదార్థాలన్నీ ఎక్స్పైరీ డేట్ లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ కవిత, కరుణ, శారద, తిరుపతమ్మ, కనకలక్ష్మి పాల్గొన్నారు.

పోస్ట్‌మాస్టర్ జనరల్‌ను కలిసిన కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

పోస్ట్‌మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ సుమిత అయోధ్య గురువారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్కను అందించారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాస్ పోర్ట్ సేవలు, పింఛన్లు తదితర పోస్టల్ సేవలను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ భూపాల పల్లి జిల్లాను ఆకాంక్షాత్మక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో పోస్టల్ శాఖ నోడల్ అధి కారిగా జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్‌శాఖ అందిస్తున్న ఫైనా న్షియల్ ఇన్‌క్లూజన్, సర్వీస్ డెలివరీపై దృష్టి సారించి, ఈ ప్రాంతాలలో సేవలను స వాళ్లను అధ్యయనం చేయడం, గుర్తించిన సమస్యలు పరిష్కరించి విస్తారమైన పోస్టల్ నెట్‌వర్క్ ద్వారా జిల్లాలో మెరుగైన సేవల విస్తరణ వ్యూహాలను సూచించడం పర్యటన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పర్యటన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలుతో సహా తపాలా సేవలను మరింత ప్రభావవంతంగా అమలు చేస్తుందని తెలిపారు.

విద్యార్థులకు కార్డ్స్ సంస్థ చేయూత



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం కార్డ్స్ సంస్థ డైరెక్టర్ పుష్పాలత, శ్రీపతి రాజు ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ హాజరై మాట్లాడారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య సూచన మేరకు కార్డ్స్ సంస్థ చేస్తున్న సేవ లు కొనియాడారు. సంస్థ వారికి తమవంతు సహాయ సహకారాలు అంది స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అభినయ్ చారి, జిల్లా నాయకులు లక్కీ, భిక్షపతి, రామనాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డే రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు రాజయ్య



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని నిలదీస్తూ డిసెంబర్ 23 సింగరేణి డే రోజు భూపాలపల్లి ఏరియాలో నిరసన కార్య క్రమాలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని ఏరియా స్టోర్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులను చైతన్య పరుస్తూ, సింగరేణి వ్యాప్తంగా సీఐటీయూ పిలుపుమేరకు భూపాలపల్లిలో నిరసన కార్యక్రమానికి సమాయత్తం కావాలని పిలుపు నిచ్చారు. కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న వేతనాలు సింగరేణిలో అమలు కావడం లేదని, సింగరేణిలో సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వారికి అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో 22వ జీవో ప్రకారం 24 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఐలయ్య, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో తాత్కాలిక బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

కేజీబీవీ ఏటూరునాగారం స్పెషల్ ఆఫీసర్ అరుణ



నవతెలంగాణ - ములుగు

కస్తూర్బా గాంధీ పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధనకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ఏటూరునాగారం స్పెషల్ ఆఫీసర్ అరుణ గురువారం తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న పిజిసిఆర్టీ తెలుగు, పీజీసిఆర్టీ ఫిజిక్స్ ఈ విద్యా సంవత్సరానికి తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు స్థానికులు అర్హత గల మహిళ అభ్యర్థులు వారి ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 20,21న ఏటూర్‌నాగారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో సంప్రదించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్‌కు వ్యక్తిగతంగా దరఖాస్తు సమ ర్పించాలని తెలిపారు. పిజిసిఆర్టి తెలుగు కోసం ఎంఏ తెలుగు, పీజీసీఆర్టీ ఫిజిక్స్ కోసం ఎంఎస్సీ ఫిజిక్స్ అర్హత కలిగి ఉండాలని, పూర్తి వివరాలకు స్పెషల్ ఆఫీసర్ అరుణ(9381942209)ను సంప్రదించొచ్చని అన్నారు.

రాష్ట్రస్థాయికి బిట్స్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని ఇద్దరు విద్యార్థులు సీఎం కప్ 2024 - 25లో భాగంగా రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డివైఎస్ఓ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఫుట్ బాల్ పురుషుల విభాగం నుండి బాలాజీ విద్యార్థులు ఎంపికయ్యారని, త్వరలో ఈ నెల 27 నుండి 29 వరకు హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొంటారని బిట్స్ ప్రిన్సి పాల్ రాజేష్‌కుమార్ తెలియజేశారు. పోటీలకు ఎంపికైన 10 వ తరగతి విద్యార్థులు పిక్కల సాత్విక్, చంద్రగిరి రితిక్‌బాబును ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛం అందజేసి అభి నందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని, జిల్లాకి, పాఠ శాలకి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. దానిలో భాగంగానే విద్యార్థులకు ప్రతిరోజు క్రీడలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ ఏ. వనజ, సెక్రటరీ జి .రాజేశ్వర్ రెడ్డి , ప్రిన్సిపాల్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అంబేద్కర్‌ను అవమానపరచడం సిగ్గుచేటు

భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి



నవతెలంగాణ - ములుగు

ప్రపంచం మేధావి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరచడం సిగ్గుచేటని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి మాదిగ అన్నారు. భారత పార్లమెంటులోఅంబేద్కర్‌పై హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నట్టు చెప్పారు. గురువారం జిల్లా కేం ద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడారు. భారత రాజ్యాంగ పరి ధిలో జరిగిన ఎన్నికలలో గెలిచి రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటానని చెప్పి అవమానపరచడం సిగ్గుచేటన్నారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నదునూరి రమేష్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కనకం దేవదాసు, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా నాయకులు పోరిక రాహుల్ నాయక్ ,మట్టేవాడ తిరుపతి,ఓరుగంటి అనిల్,హర్షం రఘు పోరిక శ్యామల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను దేశించిన పూర్వ విద్యార్థులు రెండు కంప్యూటర్లను గురువారం పాఠశాలకు బహుకరిం చారు. ప్రభుత్వ పాఠశాలలో, 10వ తరగతి పూర్వ విద్యార్థులు రూ.50వేల వి లువైన రెండు కంప్యూటర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమారెడ్డి అ ధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి దివాకర్ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్, సోమారెడ్డి మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు భావితరాల విద్యార్థులకు, కంప్యూటర్ రంగంలో శిక్షణ పొందాలనే లక్ష్యంతో కంప్యూటర్లు బహుకరించినందుకు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సతీష్, వేణుగోపాల్, రవి కిరణ్, వీరభద్రి, పాఠశాల ఉపాధ్యాయులు, సుధాకర్, వెంకటస్వామి, నాగమణి, పద్మ లత, మల్లికార్జున్, ప్రవాహ, అనిత, కిరణ్ కుమారి పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూర్‌నాగారం కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేజీబీ పాఠశాలలో గురువారం సందర్శిం చడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వారిని అడ్డగించడంతో పాఠశాల ముందు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ మా ట్లాడుతూ పాఠశాలలో మెనూ సక్రమంగా పాటించడం లేదనే సమాచారం మే రకు పాఠశాలను సందర్శించినట్టు చెప్పారు. కాగా వారి లోటుపాట్లను సర్దిపు చ్చుకోవడానికి ప్రిన్సిపాల్ అనుమతించ లేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు సరిపడా లెక్చరర్స్ లేరన్నారు. కాంట్రాక్టు బేసిక్ టీచర్లను రెగ్యులర్ చేయాల న్నారు. సంబంధిత అధికారులు పాఠశాలను పరిశీలించి విద్యార్థుల వసతులు మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ నాయకులు కుమ్మరి నరసింహారావు, మడికొండ రాకేష్, బాలేశ్వర్, రక్షయ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

- స్పెషల్ ఆఫీసర్ ఇర్ప పుష్పనీలా



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న తాత్కాలిక పీజీ సీఆర్టీ నర్సింగ్ పోస్టు భర్తీకి ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ తాడ్వాయి స్పెషల్ ఆఫీసర్ ఇర్ప పుష్పనీలా గురువారం ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ చదివిన స్థానిక మహిళా అభ్యర్థి, వారి ధ్రువీకరణ పత్రాలతో నేడు, రేపు కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయం స్పెషలాఫీసర్‌కు వ్యక్తిగతంగా దరఖాస్తు సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు కేజీబీవీ తాడ్వాయి స్పెషలాఫీసర్ పుష్పనీలా(9490420852)ను సంప్రదించొచ్చని సూచించారు.

32 నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు

- భూ కొనుగోలు మాల్‌లో 'నవతెలంగాణ' ఎఫెక్ట్
- చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్యలో మాయాజాలం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

చాకలిఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్యలో జరిగిన భూమి కొనుగోలు వ్యవహారంలో గోల్‌మాల్‌కు పాల్పడిన 32మంది నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల రెండు నెలలుగా 'నవతెలంగాణ' దినపత్రిక ఈ విషయమై వరుస కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. జిల్లా సమాఖ్యలో ఉన్న నిధుల్లో రూ.2.35 కోట్లు వెచ్చించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేద్దామనే దురుద్దేశంతో పాలకమండలి సభ్యులతోపాటు కొంతమంది జిల్లా అధికారులు ఈఅవినీతికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో రూ.4లక్షల నుండి రూ.5 లక్షలు కూడా విలువ లేని భూమి 4 ఎకరాలను రూ.2.35 కోట్లకు కొనుగోలు చేశారు. ఇందులో డిఆర్డిఏలో పనిచేస్తున్న జిల్లా అధికారులతోపాటు చాకలి ఐలమ్మ జిల్లా మహిళా స మాఖ్య పాలక ప్రతినిధులు భారీఅక్రమాలకు పాల్పడినట్లు అధికారుల విచార ణలో వెల్లడైంది. రూ.2.35 కోట్లను డీఆర్‌డీఏలోని జిల్లా అధికారుల సహకా రంతో మధ్యవర్తులు 21మంది పేరిట చెక్కులను పంచుకున్నారు. ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న నిందితులపై చట్టరిదిలో చర్యలు తీసుకుని శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బూడిద గోపిల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మహిళలు ధర్నా నిర్వహించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం.

ఈ వ్యవహారంలో 2 కోట్ల 35 లక్షల్లో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని రెండు విడుదలుగా 55 లక్షల రికవరీ చేశారు. ఇప్పటికే ఈ కుంభకోణంలో డిఆర్డిఎలో జిల్లా అధికారులైన ఇరువురు శ్రీనివాసరావు, సమ్మక్కలను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి వసంత ఫిర్యాదు మేరకు చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, అకౌంటెంట్లతోపాటు భూమిని విక్రయించిన మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మీనరసయ్య, ఆయన కుమారుడు వీరేందర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, మధ్యవర్తి కందగట్ల అశోక్ లతోపాటు మరో 25మందిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు జనగామ ఏసీపీ పార్థసారథి గురువారం తెలిపారు. ఇదిలా ఉండగా జనగామ జిల్లాలోని పలు గ్రామైక్య సంఘాల్లోని పెద్దలు రూ.4 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది.

మహిళ స్వయం సహాయక సంఘాల పొదుపుపై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలోని సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి మూడు నెలలకు ఒక సారి నిధుల ఖర్చుపై ఆడిట్ చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలోని పొదుపు సంఘాల మహిళలు కోరుతున్నారు.

సీఎంకప్ రాష్ట్రస్థాయి క్రీడలకు మండల క్రీడాకారులు

నవతెలంగాణ-పాలకుర్తి



సీఎంకప్ రాష్ట్రస్థాయి క్రీడలకు మండలంలోని క్రీడాకారులు ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 18వరకు డివైఎస్ఓ నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో పాలకుర్తి మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను ఘనపరిచి జిల్లాకే పాలకుర్తి మండలాన్ని టాప్‌గా నిలిపారని తెలిపారు. జిల్లాస్థాయి సీఎంకప్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించి సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీలు కూటికంటి శ్రీనివాస్, మామిండ్ల సొమ్మల్లు, అశోక్, యాది, మంజుల, సుస్మిత, సుధారాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిర్దేశిత సమయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తిచేయాలి

- జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



నవతెలంగాణ-జనగామ

నిర్దేశిత సమయంలోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తిచేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సంబంధిత సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని శామీర్పేట్‌లో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వేయర్‌లు చేస్తోన్న సర్వేసరళిని పరిశీలిస్తూ క్రమబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. అదే విధంగా తానే స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, సొంత స్థలం కలిగి ఉన్నారా? నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? అని తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారి సొంతింటి కలను నిజంచేసేందుకు గాను చేపట్టిన ఈ సర్వేను సజావుగా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సమయంలోగా ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : నిర్దేశిత సమయంలోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. గురువారం మం డలంలోని తమ్మడపల్లి గ్రామాల్లో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు.

అనుచిత వ్యాఖ్యలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

- కేవీపీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్



నవతెలంగాణ-జనగామ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే క్షమాపణలు చెప్పాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జనగామ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఈవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర మంత్రి అమిత్‌షాదిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అధ్యక్షతన వహించగా బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే బేషరతుగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలన్నారు. భారత పార్లమెంటు చరిత్రలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాతపై వ్యంగ్యంగా అనుచితంగా మాట్లాడడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. బీజేపీ తన మనువాద ధోరణిని మరోసారి పార్లమెంట్ సాక్షిగా వెళ్లగక్కిందని అన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలను అమిత్ షా వెనుకకు తీసుకోకపోతే దేశవ్యాప్త ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య, పల్లెర్ల లలిత, సహాయ కార్యదర్శి గడ్డం యాదగిరి మారపాక రమేష్, కెవిపిఎస్ మహిళా కో-కన్వీనర్‌ఎండి హతియాసుల్తానా, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్ జిల్లా నాయకులు ఆరురి కష్ణ , మహిళా సంఘం పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ, అంబేద్కర్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బక్క సునీల్ , ఇక్కుర్తి వెంకటేష్, మబ్బు రాములు, మేడ నరసింహులు, ఆడెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

కులగణన సిబ్బందికి గౌరవ వేతనం చెల్లించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి కుల గణన సర్వే నిర్వహించిన సిబ్బందికి గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కులగనన సర్వేపూర్తయి 20రోజులు గడుస్తున్నప్పటికీ గౌరవ వేతనం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కులగనన నిర్వహించిన సిబ్బందికి విధులు నిర్వహించిన ధ్రువపత్రాలతో పాటు, సెలవు దినాల్లో సర్వే నిర్వహించిన సిబ్బందికి సిసిఎల్ ఇవ్వాలన్నారు. సర్వేనిర్వహించిన సిబ్బందికి నిధులు విడుదలైనప్పటికీ నేటికీ గౌరవ వేతనం అందలేదని తెలిపారు. వెంటనే గౌరవ వేతనం చెల్లించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అరెస్టు చేయడం అన్యాయం : టీఎంఎం

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా జరగడం కోసం మాలలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడానికి వెళుతున్న మాలలను అరెస్టు చేయడం అన్యాయమని జిల్లా తెలంగాణ మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన నాటి నుండి ప్రభుత్వం సర్వేల ప్రకారం ఎవరు లబ్ధి పొందారు ఎవరికి అన్యాయం జరిగిందని శాస్త్రీయంగా సర్వే చేసిన తర్వాతనే రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తుంటే కొన్ని పార్టీలు విడదీసి పరిపాలించు అనే సూత్రాన్ని పాటిస్తూ దళితులను రాజ్యాధికారం దూరం పెట్టడంలో భాగమే ఈ దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని తమ్మడి మహేందర్. చెవుల రాజేష్, మల్యాల సురేష్ అన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్యూరిఫైర్ మిషన్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బగుంటపల్లికి మాడిశెట్టి ఉప్పలయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మాడశెట్టి సత్యనారాయణ రూ.20వేల విలువైన మినరల్ వాటర్ మెషిన్‌ను అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే మానసిక వికాసం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్యనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అమీర్, ఉపాధ్యాయ బృందం కొట్టే కనకయ్య శ్రీవిద్య, దీక్షిత, మమతలు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షన్‌దారుల సమావేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పింఛనుదారుల దినోత్సవ సందర్భంగా డిఎస్‌నకారను గుర్తు చేసుకుంటూ గురువారం ఎర్రోజు రామస్వామి అధ్యక్షతన పింఛందారుల భవనంలో సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో ఉన్నపెన్షన్ మిత్రులుదారులు 85మంది హాజరయ్యారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎం.జనార్ధన్‌రెడ్డి, సరాబ్ వీరన్న, కొడకొండ్ల బాధ్యులు విఠల్‌రెడ్డి, ఘన్‌పూర్ అధ్యక్షులు దస్తగిరి, ప్రధానకార్యదర్శిచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ తొల్పునూరి రామచం ద్రం, జిల్లా కోశాధికారి కొత్తూరి సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గాదెకాథరిన్, మద్రి జనార్ధనరెడ్డి, మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, కార్యదర్శి మంజుల రామస్వామి పాల్గొని సుమారు 26 మంది పింఛన్ దారులను సన్మానించారు. శ్రీరామ్ రుక్మిణి, రత్నమాల వి. శ్రీనివాస్, కె.సదానందం నారాయణ రెడ్డి, రామచంద్రం మూర్తి, ఎం.ఐలయ్య, జయమ్మ, బస్వ మల్లయ్య, వీరారెడ్డి, బండి యాదగిరి, దుబ్బాక యాదగిరి, మినుములు చంద్రారెడ్డి తాళ్లపల్లి యాదగిరి, నారాయణ తదితరులను సన్మానించారు.

ఏపీజీవీబీ బ్రాంచీలన్నీ టీజీబీవీలో విలీనం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వరంగల్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో సేవలందిస్తున్న ఏపీ గ్రామీణవికాస్‌బ్యాంక్(ఏపీజీవీబీ)కు సంబంధించి తెలంగాణలోని బ్రాంచులన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం కానున్నట్లు ఆ బ్యాంకుల రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపినట్లు లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ గురువారం తెలిపారు. జనవరి 1నుంచి తెలంగాణలోని ఏపీజీవీబీ బ్రాంచులన్నీ తెలంగాణ గ్రామీణబ్యాంకు పేరుతోనే సేవలందించనున్నాయన్నారు. ఇందుకోసం ఏపీజీవీబీ బ్యాంకు బోర్డులను తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారబోతుందన్నారు. ఈ మార్పుల నేపథ్యంలో ఈనెల 28 నుంచి 31వరకు తెలంగాణలో ఏపీజీవీబీ సేవలు నిలిచిపోనున్నాయని, ఏటీఎంలు, ఆన్‌లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించనున్నాయ న్నారు.

శ్రీరామ్ రుక్మిణికి సన్మానం

జనగామ కలెక్టరేట్ : తెలంగాణ అల్ పెన్షనేర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్వర్యంలో పించను దారుల దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీరాం రుక్మిణీని ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో పట్టణ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి, అంబటి రాజయ్య, సదా నందం, తొడుపునూరి రామచంద్రం, శ్రీరామ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కురుమ యూత్ గౌరవ అధ్యక్షుడు గా మల్లష్

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్ల శ్రీచండీశ్వర కురుమ యువసేన యూత్ కమిటీ యూత్ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా గోరిగే మల్లేష్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

18మాసాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ రూపురేఖలు మారుస్తా : కడియం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



స్టేషన్‌ఘన్‌పూర్ కేంద్రం పరిస్థితి చూస్తే ఆశ్చర్యంగా అనిపిస్తుందని, రానున్న 18మాసాల్లో స్టేషన్ ఘనపూర్ రూపురేఖలు మార్చేస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం పాల్గొనగా గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30ఏండ్లుగా నియోజకవర్గ ప్రజలు ఆదరించి, రాజకీయంగా ఈస్థాయిలో ఉంచారని, తనకు ఎమ్మెల్యేగా మరోసారి, తనకూతురు ఎంపీగా కావ్యకు ఎన్నికల్లో ప్రజలిచ్చిన మెజారిటీకి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ జెండాను ఎల్లప్పుడూ నియోజకవర్గంలో ఎగురవేసే బాధ్యత మనందరిపై ఉందని పార్టీ శ్రేణులకు సూచించారు. పాత, కొత్త అనే అభిప్రాయ బేధాలు పక్కనబెట్టి ఓకె కుటుంబంలా కలిసి కట్టుగా పార్టీ ఉన్నతికి శ్రమించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముందునుంచి ఉన్నవాళ్ళు, తనతో పార్టీలోకి వచ్చినవారి మధ్య విభేదాలు సృష్టించే పనిచేయాలని అభిప్రాయం తనదికాదన్నారు. నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే నా కర్తవ్యమన్నారు. సోదరి సింగపురం ఇందిరకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టంచేశారు. తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇందిరతో కలిసినట్లుగా చెప్పారు.

రాజకీయంగా తాను చేయని పదవులు లేవని, ఇంకా నాకు ఎలాంటి పదవులు అవసరం లేదని, నాకు ఎవరితో పోటీ లేదని అన్నారు. నాడు టీడీపిలో ఉండి అభివృద్ధి చేశానని ఇక్కడి ప్రజలే చెప్తున్నారని, అదే తరహాలో సమన్వయంతో అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకుందామన్నారు. అయ్యే పనిని అవుతుందని, కానీ పనిని కాదు ఖచ్చితంగా మాట్లాడుతా.... అది నాస్వభావమన్నారు. ఏరకమైన అనుమానం లేకుండా తనవద్దకు వచ్చిన ఎవరికైనా ఎల్లవేళలా సాయం చేస్తానని మాటిచ్చారు. ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నియమ, నిబంధనలు పాటించాలని అన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయ డమే లక్ష్యమని అన్నారు. సంక్రాంతిలోపు స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా మారుస్తూ ప్రకటన రాబోతున్నదని అన్నారు.

రూ. 25కోట్ల నిధులు తెచ్చి, ప్రజా మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో500మంది కూర్చునే వీలుగా టౌన్‌హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. రూ.26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100పడకల ఆస్పత్రి భవన నిర్మాణాలకు సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక వసతులతో గ్రంథాలయం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

గ్రామానికి250 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన పిలుపు మేరకు, అవకాశంగా తీసుకొని 15ఏండ్లుగా వెనుకబడిన నియోజక వర్గ అభివద్ధికి కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ గౌడ్ సారథ్యంలో నియోజక వర్గాన్ని అన్నివిధాల అభివద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో

సీనియర్ నాయకులు బెలిదే వెంకన్న, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు, డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి గన్ను నర్సింహులు, నాయకులు కొలిపాక సతీష్, నీల శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సున్నం యాదగిరి, బొల్లు లక్ష్మీ, నీరటి ప్రభాకర్, నీల గట్టయ్య, గట్టు రమేష్, నీల సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

గుండె పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జెవీవీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ

ఈనెల 21వ తేదీన శనివారం జిల్లా కేంద్రంలోని చెంపకేహిల్స్ లో నిర్వహించు ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మారినఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం ఫలితంగా అనేక మంది గుండె జబ్బులతో బాధప డుతున్నారన్నారు. వైద్య ఖర్చులు అందరికి అందుబాటులో లేని కారణంగా పేద వారికి వైద్యం అందించాలనే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక, అరబిందో ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు ,పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత ప్రసాద్ రావు నేతత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు

గిరిజన గురుకుల పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని గూడూరులో గల గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఎంపీడీవో రాములు, హౌసింగ్ డీఈవో సాయి రాంరెడ్డిలు గురువారం సందర్శించి పరిశీలించారు. బాలికల గురుకుల పాఠశాలలో వంట సామాగ్రితో పాటు కూరగాయలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుకరాథోడ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగ విద్యుత్ సమస్యలను పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

- విద్యుత్ శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ రాంబాబు

నవతెలంగాణ-పాలకుర్తి / స్టేషన్‌ఘన్‌పూర్



విద్యుత్ శాఖ స్టేషన్ఘన్పూర్ డివిజన్ పరిధిలోగల 280 వ్యవసాయ రంగానికి సంబంధించి విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులకు విద్యుత్ ను అందిస్తున్నామని స్టేషన్ ఘన్పూర్ డిఇ రాంబాబు తెలిపారు. గురువారం వేరువేరుగా నియోజకవర్గ కేంద్రాల్లో విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం శ్రమించారని తెలిపారు. పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ డివిజన్లో ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించామని అన్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్ లోని పాలకుర్తి టౌన్ 58, పాలకుర్తి రూరల్ 29, కొడకండ్ల 21, స్టేషన్‌ఘన్‌పూర్ 36, రాజవరం 64, శివునిపల్లి 18, జఫర్‌గడ్ 54 సమస్యలను పరిష్కరించగలిగామని తెలిపారు.

వ్యవసాయ విద్యుత్తు బోరు బావుల కనెక్షన్ల పనులు త్వరితగతిన పూర్తి చేస్తూ, జిల్లాలో డివిజన్ ముందంజలో ఉందన్నారు. విద్యుత్తు వినియోగదారుల సహకారంతోనే కొద్దిసమయంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. మండలాల వారీగా 280 సర్వీసులను మంజూరి చేశామన్నారు. డివిజన్ పరిధిలో సుమారు రూ.18కోట్ల విద్యుత్తు బకాయిలు ఉన్నాయని, వినియోగదారులు స్పందించి సకాలంలో బిల్లు బకాయిలు చెల్లించి, సంస్థకు సహకారం అందించాలని కోరారు. రైతులు వారి వ్యవసాయ క్షేత్రాల్లో ఎలాంటి విద్యుత్తు మరమ్మత్తులు స్వతహాగా చేసుకోవద్దని, అపాయం కొని తెచ్చుకోవద్దని సూచించారు. విద్యుత్తు సిబ్బంది సైనికుల్లా శ్రమిస్తున్నారని, వినియోగదారులు సహకరించి, విద్యుత్తు సంస్థకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ పాలకుర్తి అర్బన్ ఏ ఈ ఆవిరినేని రణధీర్ రావు, రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధులు చికిత్స శిబిరం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని కుందారంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం పశుసంవర్ధక సాంకేతిక సహకారంతో దూల ప్రదర్శన, శిబిరం నిర్వహించడం జరిగినది శిబిరానికి 70పశువులు రాగా వాటికి స్థానిక డాక్టరు బి.భగవాన్ రెడ్డి , డాక్టర్ శిల్పవాటికి గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. శిబిరానికి ముఖ్యఅతిథిగా పశుగాణ అభివద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి డాక్టర్ వి.రఘుబాబు హాజరై రైతులను దేశించి మాట్లాడుతూ పాడి రైతులు కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెమను అందుబాటులోఉన్నది వాటిని గోపాల మిత్రుల ద్వారా దగ్గరలోని పశువైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నదని వాటిని రైతులు వినియోగించుకోవాలని కోరు. గోపాలమిత్ర కత్రిమ గర్భాదారణ చేయగా పుట్టిన 80 మేలు జాతి దూడలను ప్రదర్శన చేయడం జరిగినది ఈ శిబిరానికి పశుగాణ అభివద్ధి సంస్థ సూపర్ వైజర్ ఏ.జయపాల్ రెడ్డి, జేవివో శ్రీనివాసు, విజయ డైరీ అధ్యక్షులు కె.చంద్రశేఖరరావు, గోపాల మిత్రలు ఏ.వీరస్వామి, బి.రమేష్, ఎండి.యాకుబ్ పాషా, పి.శోభన్ బాబు, సత్యనారాయణ, పాడి రైతులు పాల్గొన్నారు.

అమిత్‌షా అవమానకర మాటలపై భగ్గుమన్న పార్టీలు, ప్రజాసంఘాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డిసిసిఅధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో గురువారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా, మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటులో జరిగిన చర్చలో భాగంగా అమిత్‌షా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు బీజేపీ కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటుందని, అంబేద్కర్ అంటేనే మతతత్వ పార్టీ అయిన బిజెపికి చిన్న చూపు ఉందని, అంబేద్కర్ ని అవమానపరిస్తే, దేశ ప్రజలను అవమానపరిచినట్లే, ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి అంబేద్కర్ అని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. అంబేద్కర్ కించపరిచే విధంగా అమిత్ షా మాట్లాడటం సిగ్గుచేటని, అమిత్ షా ని తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి ఉపసంహరించాలని, లేదంటే ఈ నిరసనను మరింత ఉధతం చేస్తాం అంటూ ప్రధాని మోడీని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధిచేసి పూల మాల వేశారు.

జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీ మిద్దేపాక సిద్దులు,ఎస్సి జిల్లా అధ్యక్షులు గనిపాక మహేందర్, మేడ శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గంగం నరసింహారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకర శ్రీనివాస్‌రెడ్డి, జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బడికె కష్ణస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాళ మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ గాదెపాక రామచందర్, బొట్ల శ్రీనివాస్, దూడల సిద్ధయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, నామాల శ్రీను,ఎసర్ల అంజయ్య,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్, పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీనివాస్ ,డిసిసి సెక్రెటరీ చిర్రా హనుమంత రెడ్డి, రంగు రవి, సలీం, పట్టణ మైనార్టీలు అధ్యక్షురాలు మున్నీ బేగం,ఆకుల లక్ష్మణ్, సాదం జంపన్న, పిడుగు రమేష్ పరశురాములు, కష్టారెడ్డి, తాంద్ర కమలాకర్, నవీన్, ఆండాలు, సుమతీ,అందే సరిత,పర్వీన్, కూకట్ల సుజా త, ఉమామహేశ్వరి, నవనీత, నోముల రాజు, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నీరుకుల్లలో దిష్టిబొమ్మ దగ్ధం



ఆత్మకూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా మండలంలోని నీరుకుల్లా గ్రామంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్చంద్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు . మాల సంఘం కమిటీ హాల్ నుండి గ్రామ బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు దిష్టిబొమ్మను ఊరేగించి దగ్ధం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీని భూస్థాపితం చేస్తామని తెలంగాణలో బిజెపి పార్టీని అధికారంలోనికి రానివ్వమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నృతకని వసంతుప్పరి ప్రభాకర్, పైడివంగేటి, చంద్రన్న, దాసరి కమలాకర్ , సిరిమిల్ల రాజేందర్, విజయకుమార్ తుప్పరి రమేష్ గజ్జల బిక్షపతి గజ్జల మహేందర్ నేతకాని ప్రదీప్, మాలకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మీరాబాయి వేషధారణను ప్రదర్శించిన అమూల్య

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని గూడూరులో హిందీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా గూడూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అమూల్య హిందీ కవయిత్రి మీరాబాయి వేషధారణను ప్రదర్శించడంతో గూడూరు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అభినందించారు. మీరాబాయి వేషధారణను ప్రదర్శించి ప్రతిభను కనబరిచిన అమూల్య మీరాబాయి తరహాలో కవయిత్రిగా నటించారు. గత నెలలో జరిగిన హిందీ కాంప్లెక్స్ సమావేశంలో అమూల్య మీరాబాయిగా నటించడంతో గూడూరు కాంప్లెక్స్ పరిధిలో గల దేవరుప్పుల మండలం చౌడూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి.కుమారస్వామి తమ చరవాణిలో మీరాబాయి వేషధారణలో ఉన్న అమూల్య ఫోటోను బంధించారు. మీరా భాయ్ వేషధారణ పోలికతో ఉన్న అమూల్య చిత్రపటాన్ని ఉపాధ్యాయుడు కుమారస్వామి చిత్రలేఖనంతో చిత్రపటాన్ని గురువారం మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో అమూల్యకు బహుకరించారు. చిత్రపటాన్ని అమూల్యకు బహుకరించడం పట్ల హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కుమార్, సిహెచ్.శ్రీనివాస్, మంజుల, సంజీవ్, శంకర్ లతోపాటు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు విద్యార్థిని అమూల్యను ఉపాధ్యాయుడు కుమారస్వామిని అభినందించారు.



కల్వల గ్రామంలో సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కల్వల గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ క్రమానికి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న హాజరై ఒక్కటి, రెండు, మూడు, నాలుగు వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సైడ్‌డ్రెన్లు, దోమల బెడద తదితర సమస్యలను సీపీఐ(ఎం) బృందం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పాపారావు, వెంకన్న మాట్లాడుతూ తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించాలని కోరారు. ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలను గుర్తించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు, తాడబోయిన శ్రీశైలం, అల్వగొండ సావిత్ర, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, చంద వెంకన్న, సుంకరి వెంకన్న, పోతర బోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రధానోపాధ్యాయురాలు లీలా శోభారాణి

పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర

రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలా శోభారాణి అన్నారు. క్లబ్ ప్రతినిధులు కురువెల్ల రాజగోపాల్, గంట వేణుగోపాల్, ముస్కు భాస్కర్ సహకారంతో పాఠశాలకు చెందిన 25మంది పదో తరగతి విద్యార్థులకు గురువారం ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, రమేష్ బాబు, భాస్కర్, ప్రవీణ్, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో రూట్-1 మహబూబాబాద్ నుండి బోడగుట్ట తండా మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, కొత్తపాత ఇర్సులాపురం, రామగుండాల, జగత్రావుపేట కంబాలపల్లి, నారాయణపురం వరకు ఇల్లందు రూట్-2 మహబూబాబాద్ నుంచి కంబాలపల్లి, గురిమెళ్ల వినోభానగరం, గౌరారం, బాలాజీపేట, పెత్తళ్లగడ్డ వరకు, బయ్యారం రూట్-3 మహబూబాబాద్ నుండి గంధంపల్లి, కోటగడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి, కస్తూరినగరం, గంధంపల్లి ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. నామలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని, వారిని చూసేందుకు వచ్చే వారి తల్లిదండ్రుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున ప్రతి ఆర్టీసీ బస్సుల నామలపాడు స్టేజి దగ్గర స్టాప్ చేయాలని వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. గురువారం మండలంలోని జీవంచిపల్లి, పినిరెడ్డిగూడెం, బుద్దారం గ్రామాల్లో చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రజల నుండి స్పందన విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు లేని లబ్దిదారులు అనేక మంది ఉన్నారని చెప్పారు.ఈ సర్వేలో సీపీఐ(ఎం) నాయకులు మల్లెల నాగమణి, భాగం లోకేశ్వరావు,వి.మోహన్, శాఖ కార్యదర్శులు అలవాల రామకృష్ణ, వంగూరి కొండయ్య, నాయకులు సింగం వెంకటేశ్వర్లు, భట్టు లక్ష్మయ్య,గుండెటి వీరభద్రం, తాళ్లపల్లి శంకర్, సంగు నాగరాజు, బి.నరేష్, సంగు ఉమావతి, కందునూరి సుజాత, కమల, పద్మ,రామయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.



గొర్రెలపై కుక్కల దాడి...15 గొర్రెలు మృతి

నవతెలంగాణ-చిన్న గూడూరు

గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందిన ఘటన చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గొర్రెల కాపరి చిత్తారి యాకన్నకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మతి చెందినట్టు బాధితుడు తెలిపారు. దీంతో సుమారు 1,50,000 నుంచి 2,00,000 వరకు నష్టం జరిగినట్టు పేర్కొన్నారు. గొర్రెల పెంపకంనే ఆధారపడి బతుకుతన్న తనుకు ప్రభుత్వం పరిహారించి ఆదుకోవాలని కోరారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకులు ఎడ్ల మల్లయ్య మాట్లాడుతూ మండలంలో కుక్కల బెడత తీవ్రంగా ఉందని, కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు.

భాష్పవాయువు ప్రయోగంతో మాక్‌డ్రిల్

వజ్ర వాహనంతో టియర్ స్మోక్ గ్యాస్ గ్రైనేడ్ ప్రయోగం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలోని కొత్త పరేండ్ గ్రౌండ్‌లో గురువారం మాక్‌డ్రిల్‌లో భాగంగా వజ్రా వాహనంతో సాయుధ పోలీస్ అధికారులు టీఆయర్ స్మోక్ గ్యాస్ గ్రినేడ్‌ను ప్రయోగించారు. అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, ప్రజలను ఇబ్బంది పెట్టేలా ధర్నాలు చేసినపుడు శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ వారు ఎలాంటి విధులు నిర్వహించాలి, వారిని ఎలా అదుపులో పెట్టాలి, గుంపును ఎలా చేదారగొట్టాలి అనే అంశంపై మాక్ డ్రిల్ల్, మాబ్ ఆపరేషన్ డ్రిల్ల్ నిర్వహించచినట్టు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్,విజయ్ ప్రతాప్,ఆర్.ఐలు అనిల్, సోములు, ఎస్‌బి సీఐ చంద్రమౌళి, టాస్క్ ఫోర్స్ సీఐ హతీరం, ఎస్ఐ తహర్‌బాబా బెల్ అఫ్ అర్మ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



పల్లె స్థాయి నుండి గ్రామీణ క్రీడలు,సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడానికి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ క్రీడాకప్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయి అని క్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జిల్లా స్థాయి సీఎం కప్-2024 క్రీడా పోటీలకు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారితో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించి సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించినట్టు తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంతో కష్టపడి వచ్చిన క్రీడాకారులు, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం కాదనీ ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను జిల్లా కలెక్టర్ ప్రశంసించి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా క్రీడల అధికారినీ జ్యోతి, తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, పి.ఈ.టిలు, నయామ్, శంకర్‌నాయక్, పద్మావతి, ఐలయ్య, సునీత, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

డీవైడర్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుండి మంగళ కాలనీ వరకు డివైడర్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో సీపీఐ(ఎం) టుటౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ డీఈ ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుండి రజాల్‌పేట వరకు రోడ్డు వెడల్పులో భాగంగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఇండ్లను కోల్పోయాయని, అయినా సెంట్రల్ లైటింగ్ వస్తుందని సంతోషపడి అభివృద్ధికి ఆటంకం కాకుండా ప్రజలు ఉన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం మాట తప్పి ఇప్పుడు నెహ్రూ సెంటర్ నుండి బాబునాయక్ తండ క్రాస్ వరకే డివైడర్ సెంటర్ లైటింగ్ చేస్తామని చెప్పడం శోచనీయమని విమర్శించారు. పత్తిపాక మంగలి కాలనీ సాంక్రియ తండా ప్రజలకు డివైడర్ సెంట్రల్ లైటింగ్ అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. వెంటనే నెహ్రూ సెంటర్ నుండి మంగలి కాలనీ వరకు డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. లేనివిడల ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, టూ టౌన్ కమిటీ సభ్యులు నక్క సైదులు, ఎర్ర శ్రీనివాస్, ఎస్ కే తజ్జు. ఎండి రజాక్, లాలయ్య, పులుగుజు వెంకన్న, మందుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



కార్యకర్తలు అధైర్యపడొద్దని, కష్ట సుఖాల్లో అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్యాల, చిన్నవంగర, పెద్దవంగర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఆమె పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు గంజి విజయ్ పాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, శ్యామ్, గోపాల్, వేణు, సుధాకర్, నరేందర్ రెడ్డి, శ్రీను, గద్దల ఉప్పలయ్య, బెడద మంజుల తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారపు మహేందర్ తల్లి బక్కమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హామ్యానాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తునం శ్రవణ్, పెద్ది ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నామస్మరణే దేశ ప్రజలకు రక్ష

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మహబూబాబాద్



అమిత్‌షా వ్యాఖ్యలు నిరసిస్తూ గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని రామ్మూర్తి అన్నారు. పార్ల మెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కించ పరిచేలా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్‌ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని, అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధి పత్య మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ని విస్మరిస్తున్నారని అన్నారు. ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్‌ని సర్వోన్నతమైన మేధావిగా కీర్తిస్తుంటే దేశ పాలకులు మాత్రం తులనాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి మోడీ అమిత్‌షాలుక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ మందుల మహేందర్, మచ్చ వెంకన్న, పులిబుజ్జి వెంకన్న ఇల్లటూరి లాలయ్య, ఇస్లావత్ రెడ్డి, గాడిపెల్లి వెంకన్న, ఆనంద్ పాల్గొన్నారు.

మహిళలు, రైతులు పొదుపు సంఘాల్లో చేరాలి

ప్రగతి సేవా సమితి మండల కోఆర్డినేటర్

ఐనాల పరశురాములు

నవతెలంగాణ-మరిపెడ



పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టుగా ప్రతి మనిషి పొదుపు చేసుకోవాలని మహిళలు, రైతులు, పొదుపు సంఘాలలో చేరాలని ప్రగతిసేవా సమితి మ్యాక్స్ సొసైటీలో సభ్యులుగా చేరాలని మరిపెడ మండలం కోఆర్డినేటర్ ఐనాల పరశు రాములు అన్నారు. గురువారం మండలంలోని మరిపెడ, గాలివారిగూడెం, బీచురాజుపల్లి, పురుషోత్తమాయగూడెం, మరిపెడ (బంగ్లా) ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరశురాములు వారితో మాట్లాడుతూ మహిళలు, రైతులు, కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే వారందరూ వయసు, కుల, లింగ బేధం లేకుండా ప్రతి ఒక్కరు పొదుపు సంఘాలలో చేరాలని కోరారు. పొదుపు సంఘాలు, సొసైటీలు బలోపేతంగా నడవాలంటే పొదుపు సంఘాల, సొసైటీల లీడర్లు అంకితభావంతో కృషి చేస్తే అభివృద్ధి చెంది నిరుపేద, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలిగి అవసరాలు తీరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ ఏరియా కోఆర్డినేటర్‌లు జిన్నా లచ్చయ్య, ఆలేటి వంశీ, అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక సువార్త, పురుషోత్తమాయగూడెం గ్రామ కోఆర్డినేటర్ దాట్ల రాము, గాలివారి గూడెం కోఆర్డినేటర్ ఎడెల్లి మహేశ్వరి, అమతండా కోఆర్డినేటర్ సునీత, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



28నుంచి 30వరకు యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలు

- జిల్లా కార్యదర్శి బానోతు హరినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

డిసెంబర్ 28, 29, 30 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ 6వ విద్య వైజ్ఞానిక రాష్ట్ర మహాసభల జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ హరినాయక్ కోరారు. గురువారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో భోజన విరామ సమయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం చర్చ చేసి, నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రభుత్వానికి తెలియజేసేలా మహాసభలు ఉపయోగ పడతాయన్నారు. మహాసభకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ ఆకునూరి మురళి, స్థానిక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, మేకల కుమార్, కే రాజశేఖర్, మండల కార్యదర్శి కృష్ణ, సభ్యులు ఎస్ ప్రభాకర్, జె రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురవి : డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో నల్లగొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ఉపాధ్యాయులను కోరారు. కురవి ఉన్నత పాఠశాలలో గురువారం గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో జరిగే రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యలపై, వివిధ విద్యారంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి పి మంజుల, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ ప్రదీప్, ఎస్ లక్ష్మణ్ రావు, పి మాధవి, రవీందర్, యాకమ్మ, రాజు, రవీందర్, రాజేందర్, దైద వెంకటేశ్వర్లు, బొందిలి వెంకన్న, లక్ష్మి, విజయలక్ష్మి, విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



పంట రుణమాఫీ కోసం ఐక్య పోరాటం

రైతు కన్నీటి రిలే దీక్షకు ప్రజా సంఘాల మద్దతు

నవతెలంగాణ-కురవి

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పూర్తిస్థాయిలో పంట రుణమాఫీ కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమానాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరాస్వామి, గిరిజన సామాజిక చైతన్య కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌నాయక్ అన్నారు. కురవిలో రైతు బేతమళ్ల సహదేవ్ రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని కోరుతూ చేపట్టిన రైతు కన్నీటి రిలే నిరహార దీక్ష గురువారానికి 5వ రోజుకు చేరింది. ఈ దీక్షకు ఎల్‌హెచ్‌పిఎస్, ఎరుకల సంఘం, వికలాంగుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న రైతు సహదేవ్‌తో పాటు రైతురుణమాఫీ కానీ ఎందరో రైతులు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతూ బ్యాంకుల, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ.2లక్షల లోపు రైతులందరికి రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో సుమారు 33శాతం రైతులకు రుణమాఫీ జరుగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి దళిత రైతు దీక్షతో కనివిప్పు జరిగి రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులందరికి రుణమాఫీ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దారాంషోత బాలు నాయక్, బిజెపి కురవి మండల మాజీ అధ్యక్షులు బద్రి గౌడ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బూర్గుల ఉపేందర్, దళిత సంఘం నాయకులు కిన్నెర మల్లయ్య, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ఇన్చార్జి కట్ట పాపయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్, మహేష్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నిమశెట్టి మహేష్, జిల్లా నాయకులు పేరం బక్కయ్య, మాల జర్నలిస్ట్ సంఘ నాయకులు బేతమళ్ల అశోక్, కొప్పుల శ్రీనివాస్, సిపిఐ గ్రామ కార్యదర్శి తురక రమేష్, ఉద్యమకారుడు బాదావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వివాహం.. యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర

త్వరలో వివాహం, అంతలోనే ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు యాకయ్య- సోమలక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కూతురు ఈదురు లావణ్య (25) డిగ్రీ పూర్తి చేసింది. ఆమెకు ఇటీవల పెళ్లి ఖాయం కావడంతో తల్లిదండ్రులు నిశ్చితార్థం చేశారు. ఏమైందో ఏమో కానీ ఉన్నట్టుండి గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో లావణ్య ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివాహం జరగాల్సిన ఇంట్లో విషాదం జరగడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ విషయమై ఎస్సై క్రాంతి కిరణ్‌ను వివరణ కోరగా.. విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సైబర్ నేరగాళ్ల చేసే ఫోన్ కాల్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ అన్నారు.గురువారం మండలంలోని గుర్తూరు గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ల కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లఫోన్ చేసి మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుళ్లం అంటూ కాల్ చేసి వారికి అత్యసరముగా డబ్బులు అవసరం అయ్యాయని, వెంటనే వారి నెంబర్ లకి ఫోనేపే/ గూగుల్ పే చేయాలనీ చెప్పి సాయంత్రం వరకు తిరిగి నగదు/లిక్విడ్ డబ్బులు ఇచ్చేస్తామని మాయమాటలు చెప్పి అమాయకపు ప్రజల వద్ద నుండి డబ్బులు కాజేస్తున్నారని, అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలను అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-చిట్యాల



గొర్ల కాపర్ల సమస్యల పరిష్కారానికై చలో హైదారాబాద్ కార్యక్రమానికి గురువారం వెళుతున్న గొర్రెల మేకల పెంపకం దారులను అక్రమంగా అరె స్టు చేయడం ప్రభుత్వ పిరికి మారిన చర్య అని సీపీఐ(ఎం) భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం ఆధ్వర్యంలో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయా లని, రెండో విడత గొర్రెల పంపిణీ ద్వారా రెండు లక్షల నగదు బదిలీ చేయా లని చలో హైదారాబాద్ ఇందిర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమానికి బయలు దేరినచిట్యాల మండల నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని, అరెస్టుల తో ఉద్యమాన్ని పోరాటాలను ఆపలేరని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దొడ్డి కొమరయ్య వారసత్వంతో ఏర్పడ్డ సంఘంను, సంఘ పోరాటాన్ని, ఆశయాలను అరెస్టులతో ఆపలేరని అన్నారు. కురుమల సమస్యలు పరిష్కరించకుంటే వారు చేసే ప్రతి పోరాటానికి తమ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు. జీఎంపీఎస్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి గొర్రె అనిల్ యాదవ్, చిట్యాల మండల అధ్యక్షులు మర్రి నరేష్ యాదవ్, జిల్లా నాయకులు యాధండ్ల మహేష్, మర్రి అశోక్, ఏళ్ళబోయిన శివ కుమార్ ,కొప్పుల రవీందర్ తదితరులను అరెస్టు చేశారని అన్నారు.



జిల్లా విద్యాశాఖలో అవినీతి పరులను తొలగించాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న అవినీతిపరులను తొలగించాలని, విద్యాశాఖను ప్రక్షాళన చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లాశాఖ పేర్కొంది. ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకత్వం గురువారం చల్వాయిలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలతో పాటు ఇటీవల వెలుగులోకి వచ్చిన ల్యాప్ టాప్‌లు, కంప్యూటర్ల గల్లంతు పై చర్చించారు. సుదీర్ఘకాలంగా జిల్లాలో పనిచేస్తున్న విద్యాశాఖాధికారితోపాటు ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా విద్యాశాఖలో తిష్టవేసి పైరవీకారులు, అవినీతి పరులుగా మారి విలువలకు తిలోదకాలిస్తున్నారని అన్నారు. యుఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ నాయకులు చాపబాబు మాట్లాడుతూ... గతంలో జిల్లా విద్యాశాఖాధికారి యుయస్పీసీకి ఇచ్చిన హామీ మేరకు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జయదేవ్‌ను(ఏసిజిఇ, జిల్లా సైన్స్ అధికారి) విధులనుండి తొలగించి పాఠశాల విధులకు పంపాలని డిమాండ్ చేశారు. క్వాలిటీ కోఆర్డినేటర్‌గా తాత్కాలికంగా నియమించిన మల్లారెడ్డిని తొలగించి నిబంధనల ప్రకారం నియామకం చేపట్టాలని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదని అన్నారు. అయినప్పటికి జిల్లా విద్యాశాఖాధికారి ఒంటెద్దు పోకడలతో కొంత మందిని ఏండ్ల తరబడి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో, డిసిఇబి లో పనిచేయించుకొంటున్నారని ఆరోపించారు. వారిని వెంటనే రిలీవ్ చేసి పాఠశాల విధులకు పంపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సౌకర్యం కొరకు చేపట్టిన అక్రమ,మూచ్యువల్ డిప్యూటేషన్లను రద్దుచేయాలన్నారు. సమగ్రశిక్షలో కాలం పరిమితి ముగిసిన కో ఆర్డినేటర్స్ ,జిసిడ.ఓ స్థానంలో అర్హులైన వారితో నియామకాలు చేపట్టాలని కోరామన్నారు. అయినా ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రక్షాళనకు పూనుకోవాలని హితవు పలికారు. సమస్యలను పరిష్కరించకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా బాధ్యులు వాసుదేవరెడ్డి, గన్ రెడ్డి ఆదిరెడ్డి, హట్కర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

యాసంగి సాగుకు రైతన్న సన్నద్ధం.. కాల్వల పరిస్థితి అధ్వానం

- ఓసి త్రీ భూనిర్వాసితులకు న్యాయం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం



యాసంగి సాగుకు మండలంలో పంట కాల్వల పరిస్థితి అధ్వానంగా ఉందని అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు గణపురం మండల పరిస్థితి ఉందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు గణపురం చెరువుని నిత్యం రిజర్వాయర్‌గా ఉంచాలని దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రామప్ప చెరువు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చినట్టు చెప్పారు. గణపురం నుండి దాదాపు 50 కిలోమీటర్ల మేర మొరంచ ప్రవహిస్తుందని, మొరంచకు ఇరువైపులా రైతులకు ఉపయోగపడుతుందని నిధులు మంజూరు చేయించానని అన్నారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తైందని అన్నారు. ఇప్పటి వరకు గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి కాలేదన్నారు. గణపురం చెరువులోని నీరు ఖాళీ అవుతుందని, యాసంగి నాట్లు వేస్తే చివరి ఘట్టంలో సాగు నీటికి ఇబ్బంది అవుతుంది అన్నారు. తక్షణమే రామప్ప చెరువు నీటిని గణపురం చెరువు మళ్ళింపునకు కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. సింగరేణి కాలరీస్ విస్తరణలో భాగంగా ఓపెన్ కాస్ట్ 3 పనులు ప్రారంభం అయిందని, తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు కొంత భూసేకరణ చేసి కొంత పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. భూసేకరణ పూర్తి అయిన రోజు ఇప్పుడు ఉన్న నాయకులు ఎకరాకు రూ.30 లక్షలు, గృహ అవసరాలకు రూ.9000 ఇప్పిస్తామని చెప్పారని అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఎక్కోడో 7 కిలోమీటర్ల దూరంలో పేలేటువంటి బాంబుల శబ్దానికి గణపురం మండలం గడగడలాడుతుందన్నారు. ఇక్కడ చారిత్రాత్మకమైన కట్టడం కోటగుళ్ళు, రామప్ప దేవాలయాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ వారు వచ్చి బ్లాస్టింగ్ సమయంలో పరీక్ష చేయాలని కోరారు. తాను మొట్టమొదటి సారి ఎమ్మెల్యే గా ఉన్నపుడు కోటగుళ్ళ దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోలేక నిరుపయోగమైనట్టు చెప్పారు. రెండవ సారి ఎమ్మెల్యే అయిన తరువాత నాటి పర్యాటక మంత్రి కిషన్‌ని కలిసి రిప్రజెంటేషన్ బుక్ ఇచ్చి నిధులు మంజూరు చేయాలని కోరానని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కోటగుళ్ళ అభివృద్ధికి, రామప్ప దేవాలయంకి నిధులు మంజూరు చేయడం సంతోషకరం అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని బావితరాలకు గొప్ప కట్టడంను అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పూర? చందర్ రెడ్డి,సీనియర్ నాయకులు డా. జానయ్య, భైరగాని కుమార స్వామి, పేరాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఎంఈఓ సంజీవరెడ్డి ప్రకాష్‌బాబు
- డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి
- సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి
- ప్రోగ్రెసీవ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసులవినయ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ఎంఈఓ సంజీవరెడ్డి ప్రకాష్ బాబు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, ప్రోగ్రెసీవ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుల వినయ్‌కుమార్ అన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు గురువారం మద్దతు తెలిపి వారు మాట్లాడారు. విద్యా శాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలోని విద్యారంగా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సుమారు 18 సంవత్సరాల నుండి 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య మెరుగు కోసం కృషి చేస్తోందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు ఆరోగ్య బీమా రూ.10లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎస్ఎస్సి ఉద్యోగులకు పదవీ విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఎంగేజింగ్ విధానాన్ని తొలగించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు శనిగారపు సుమన్, బొట్ల సురేందర్, వేల్పుగొండ హరీష్ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎండి చాంద్ పాషా, తోకల వేణు, కే రాజయ్య, సిహెచ్ సునీత, చంద్రకళ, నిర్మల,నరేష్, శ్రీనివాస్, తిరుపతి, ప్రసాద్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ మానవత్వం చాటుకున్నారు. 108 సంస్థలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా(ఈఎంటి) ఘన్పూర్‌లో పనిచేస్తున్న బాలరాజు బావ అనారోగ్యంతో బాధపడుతుండగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. తొడ ఎముకకి సర్జరీ చేయాలని దానికోసం రెండు ప్యాకెట్ల బ్లడ్ అవసరం ఉందని వైద్యులు తెలిపారు. బాలరాజు తక్షణమే 108 డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్‌కు తెలపడంతో గురువారం ఆయన స్పందించారు. హాస్పిటల్‌కి వెళ్లి రక్తదానం చేశారు. దీంతో మేనేజర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాదకరంగా 'జలగలంచ బ్రిడ్జి'


ఎన్నో ప్రమాదాలు జరిగినా.. స్పందించరా..!

మినీ మేడారం జాతరకు రాకపోకలకు ఇబ్బందికరం

నవతెలంగాణ-తాడ్వాయి







ములుగు జిల్లా తాడ్వాయి మండలం, తాడ్వాయి - పస్రా, మధ్య జలగలంచ బ్రిడ్జి క్షీణ దశకు వచ్చి, బ్రిడ్జిపై 163 జాతీయ రహదారి మరమ్మతులకు నోచుకోవడం వల్ల రహదారి ప్రమాదంగా మారింది. నడి రోడ్డుపై గుంట ఉండడంతో పాటు పక్కనే కల్వర్టు ఉంది. దాంతో వాహనదారులు గుంతపక్క నుంచి వెళ్తుండగా కొన్నిసార్లు కల్వర్టు ఢీకొన్న లారీలు, బొలోరో, డీసీఎంలు ఆటోలు కూడా ఎన్నో వాహనాలు జలగలంచలో వాగులో పడిపోయాయి. ఎంతోమంది ప్రాణాపాయస్థితిలో బయటపడ్డారు. అయినా అధికారులు జలగలంచ బ్రిడ్జిని పునర్నిర్మించి గుంతను పూడ్చలేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఇటీవల 15 రోజుల క్రితం ఈ నెల డిసెంబర్ 4న ఇదే జలగలంచ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు-లారీ ఢీ కొట్టడంతో 33 మంది తీవ్రంగా గాయాలపాలయ్యారు. అందులో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ఉద్యోగులు, ప్రయాణికులు ఎంతోమంది గాయాలపాలై ఇప్పటికీ వైద్యం కొంతమంది పొందుతున్నారు. ఇంకా కోలుకోలేదు. అక్కడ ఇరుకుగా ఉంటుంది, గుంత ఏర్పడి ప్రమాదంగా ఉంటుంది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాగా ఇది డబల్ రోడ్డు కావడంతో వాహనాలు వేగంగా వెళుతున్న సమయంలో గుంతను తప్పించబోయి కల్వర్టుపైనుంచి వాగులో పడిపోయే ప్రమాదం ఉంది. ఇలా ఎన్నో వాహనాలు కూడా వాగులో పడిపోయాయి. ట్రాఫిక్ జామ్ అయినప్పు డల్లా తాడ్వాయి పోలీసులు పస్రా ద్వారా వయా మేడ్డారం మీదుగా తాడ్వాయికి మళ్ళించుతారు. ఇలాంటి ప్రమాదం మరోసారి చోటు చేసుకోకుండా నూతన బ్రిడ్జి నిర్మించాల్సిన అధికారులు కనీసం సమస్యను పంచుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో మినీ మేడా రం జాతర ఉంది. ఇంకా వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కలెక్టర్ స్పందిం చి వెంటనే నూతన జలగలంచ బ్రిడ్జి నిర్మించి ప్రయాణికుల సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు, ఏజెన్సీ వాసులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శుక్రవారం డిసెంబర్ 20, 2024

పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలి

డాక్టర్ బుర్ర రాజబాబు

నవతెలంగాణ-మహదేవపూర్



పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని పశువైద్యాధికారి డాక్టర్ బుర్ర రాజబాబు అన్నారు. కరీంనగర్ పశు గణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో గురువారం మహదేవ్‌పూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో కృత్రిమ గర్భాధారణ ద్వారా జన్మిం చిన దూడల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాడి రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టలనివారణ మం దులను, మినరల్ మిక్చర్ పౌడర్‌ను అందించారు. గోపాలమిత్ర ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వా రా ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందిన్నారు. దీని విలువ రూ.675 ఉంటుందని, ప్రభుత్వ రాయితీపై రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భకోశ వ్యాధి చికిత్సలు 31, కృత్రిమ గర్భ ధారణ-1, 36 దూడ లకు నట్ట నివారణ మందులు వేయించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు బాలయ్య, రాజబాబు, మాజీ ఎంపీటీసీ కిష్టయ్య, మాజీ సర్పంచ్ సత్య సాగర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలింపు

ట్రాక్టర్ల పట్టివేత, ఇద్దరిపై కేసు : ఎస్సై సందీప్ కుమార్

నవతెలంగాణ-రేగొండ

ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం మండలంలోని లింగాల క్రాస్ వద్ద రేగొండ ఎస్సై తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించారు. ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని అనుమతి పత్రాలను అడగగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. మండలంలోని రేపాక గ్రామానికి చెందిన హరిబాబు, చిట్యాల మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్యగా గుర్తించి అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గణపురం

మండలకేంద్రానికి చెందిన కొయ్యల మొగిలి గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. బాధిత కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్, ఉపాధ్యక్షులు మండ రవికుమార్ గౌడ్, సంఘం సభ్యులు వడ్లకొండ నారాయణ గౌడ్, లాదల్ల సమ్మయ్య గౌడ్, మార్క మొగిలి గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, మార్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శీలం సమ్మిరెడ్డి మాతృమూర్తి సురందమ్మ ఇటీవల మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కష్టారెడ్డి, రామ్‌రెడ్డి, మాదాసి మహేందర్, అమరేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

అడ్డగోలు వసూళ్లు

బీఆర్ఎస్ మహదేవపూర్ నాయకులు మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో వాహనాల పార్కింగ్ పేరుతో గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ భర్త మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు విరుద్ధంగా పగలు ,రాత్రి వేళల్లో ఇసుక లారీల వద్ద ఒక్కోలారీకి 200 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. దీంతో లారీ డ్రైవర్లు లబో దిబోమని ఆవేదన వ్యక్తపరుస్తున్నారని అన్నారు. ఈ అక్రమ దందా చేస్తున్న టోల్ టాక్స్ గుత్తేదారులు లారీల వసూల్ చేస్తున్న స్థానిక యువకులు వీడియో రికార్డ్ చేస్తే వారిపై కక్ష్య కట్టి దాడులు చేసి భయాబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వాహనాల పార్కింగ్ టెండర్‌ను రద్దు చేసి అక్రమంగా సంపాదించిన డబ్బులను రికవరీ చేసి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

భూపాలపల్లి బస్ డిపో మేనేజర్ ఏ ఇందు

నతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నేటి డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ ఇందు కోరారు. శుక్రవారం భూపాలపల్లి బస్ డిపో లో మధ్యాహ్నం 12గంటల నుండి 1గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలు, వ్యాపారస్తులు, విద్యార్థులు 9959226707కు డయల్ చేసి సలహాలు, సూచనలు తెలపాలని కోరారు.

అల్పాహారం.. అందనంత దూరం !

ప్రభుత్వ పాఠశాలల్లో అందని టిఫిన్

బిల్లులు రాక నిలిపివేసిన నిర్వాహకులు

అర్ధాకలితో చదువుకుంటున్న విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రత్యేక తరగతులతో పాటు వంద శాతం హాజరుశాతం పెంచేందుకు అల్పాహార పథకాన్ని ప్రతిష్టాత్మకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. గతేడాది దసరా కానుకగా గత ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అమలులోకి తీసుకువచ్చింది. అయితే సర్కారు బడుల్లో ఎక్కువగా నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నారన్న నేపథ్యంలో గత ప్రభుత్వం ఒకటో నుంచి పదో తరగతి వరకు ఈ పథకం అమలులోకి తీసుకొచ్చింది. చాలా మంది పిల్లలు దూర గ్రామాల నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుకంటుండగా.. అల్పాహారం ఎంతో దోహదపడింది. కానీ పథకం ప్రారంభమైనప్పటికీ నెలల తరబడి బిల్లులు పెండింగ్ ఉండడంతో నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు. జులై, ఆగస్టు నెల వరకు అల్పాహారం కొనసాగించి ఆ తరువాత పూర్తిగా నిలిపివేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు.

మల్హర్ మండలవ్యాప్తంగా మొత్తం 5 ఉన్నత పాఠశాలలు, 2 6 ప్రాథమిక పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక ఆదర్శ పాఠశాలున్నాయి. ఇందులో 12,486 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన అల్పాహార కార్యక్రమాన్ని పాఠశాలకు వచ్చే విద్యార్థులకు 45 నిమిషాల ముందుగానే అందించేవారు. సోమవారం ఇడ్లి సాయిర్, లేదా గోధుమరవ్వ తప్మా నట్నీ, మెం గళవారం పూరి, అలుకుర్మా లేదా టమాటబాత్, సాయిర్ బుధవారం ఉప్మాసాంబర్ లేదా బియ్యంకవ్వ కిచిడీ, రబ్బీ, గురువారం చిరు ధాన్యాల ఇడ్లి, సాయిన్, లేదా పొంగల్, సాంబర్, శుక్రవారం ఉగ్గని. అటుకులు, చిరుధాన్యాల ఇడ్లీ, చట్నీ, లేదా బియ్యంకవ్వకిటిడీ, వచ్చి, శనివారం పొంగల్, సాంబర్ లేదా కూడగాయాల పులావ్ పెరుగు చట్నీ, అలు కుర్మాలో మెసుగా పాల మవర్రి విద్యార్థులకు అందించేవారు. కానీ బిల్లులు సక్రమంగా రాకపోవడంతో నిర్వాహకులు నిలిపివేసినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.



ఎన్కపల్లిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం ఎనకపల్లి గ్రామంలో యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరం పాస్టర్ జోసఫ్ ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రసంగించారు. సమస్త మానవాళికి ఏసు మార్గదర్శకుడు అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎనకపల్లి సభ్యులు పిట్టల చంద్రమౌళి, గ్రామస్తులు కూకట్ల కిష్టయ్య, సల్పాల లచ్చయ్య స్వల్పాల రమేష్, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు, సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ పాఠశాలగా ఎంపికవ్వడం అభినందనీయం

ప్రధానోపాధ్యాయురాలు పి సరిత

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలల ఎంపికలో మల్టీ జోన్ వన్ పరిధిలో జడ్పీహెచ్ఎస్ మహదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల ఎంపిక కావడం గర్వించ దగిన విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత గురువారం తెలిపారు. పాఠశాల విద్యార్థులు విద్య తోపాటు క్రీడలు, కళా సాంస్కృతిక రంగాలలో పురో గతి సాధించడంతో తమ పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులుగా నైపుణ్యం సా ధించడానికి తమ పాఠశాల విశేష కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో డిజిటల్ తరగతుల బోధన, సైన్స్ ప్రయోగాల నిర్వహణ, కృత్యాధార బోధన, క్రీడలలో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడం, శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల సమకాలీన అంశాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తదితర రంగాల పట్ల ప్రత్యేక శిక్షణనిస్తున్న ఉపాధ్యాయ బృందం మడక మధు పి సుధారాణి, డి సరిత దేవి, ఓలి పాషా, జి శ్రీనివాస్, ఎస్వీ వసుదప్రియ, ఈ వీరేశం, పి సమ్మయ్య, బి లీలారాణి, జి రజిత, ఫర్జానా కౌసర్ షాహిదా బేగం, ప్రసూన జి పూర్ణిమ, ఎం దీపిక, ఎం అంజనేయులును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

ప్రజల్లో ఆదరణ ఓర్వలేకే శ్రీనుబాబుపై నిందలు

ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాపు

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రజల్లో ఆదరణ ఓర్వలేకే శ్రీనుబాబుపై నిందలు వేయడం సరికాదని ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాపు అన్నారు. గురువారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాజబాపు మాట్లాడారు. శ్రీను బాబుకు సిమెంట్ కంపెనీ వాటాలో ఎలాంటి సం బంధం లదని అన్నారు. చిల్లర విమర్శలు చేసి ఇంకా దిగజారిపోవద్దన్నారు. ఈ ప్రాంత ప్రజల్లో సేవ చేయడమే పని గా పెట్టుకున్న కుటుంబం పై దిగజారి విమర్శలు చెయ్యొద్దొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయన చేసిన సేవకు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవే కాదు రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇచ్చినా తక్కువే అన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆయన ఎదుగుదల ఓర్వలేక అనుచర గణంతో ఆరోపణలు చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు అయితా తిరుపతిరెడ్డి కాటేవుల నవీన్ ఎనకపల్లి మాజీ సర్పంచ్ పరిషబోయిన లచ్చయ్య యాదవ్, రాజు యాదవ్ అస్రార్ కోరెస్ మోహన్, ఇతర యూత్ నాయకులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, వ్యవసాయ సాగు భూమి, నివాస గ హం, ఉపాధి అవకాశాలు కల్పన కొరకు జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. కొత్తూరు రవీందర్ చేస్తున్న ఆమరణనిరాహార దీక్ష కు గురువారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ జిల్లా కమిటీ పెరుమల్లి తిరుపతిగౌడ్, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్. బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్. బెడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లాఅధ్యక్షుడు తుర్పాటి రజిని కాంత్ లు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. దీక్షలో ధర్మ స్టుండెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ ఇన్చార్జి పురెళ్ల విష్ణు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండె రవి,చిట్యాల శ్రీనివాస్, శీలపాక నాగరాజ్ వివిధ మండలాల నాయకులు మలహర్‌రావ్, మండల నాయకులు నొల్ల అశోక్, కాడారి దేవేందర్, పుల్ల అశోక్, దూడపాక శ్రీకష్ణ, నేరేళ్ల రమేష్, దూడపాక రాజు పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజయ్య

నవతెలంగాణ- టేకుమట్ల

ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను గురువారం ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. షెడ్యూల్డ్ కులాలకు వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి విచారణకు హనుమకొండ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వివరణాత్మక వినతి పత్రాన్ని అందించారు. ఎస్సీ వర్గీకరణ సంబంధించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్గీకరించాలని కోరారు. ఇప్పటికే మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం తర్వాత కూడా ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం దారుణమన్నారు. దీంతో విద్య ఉద్యోగ వ్యాపార రంగాల్లో మాదిగలు నష్టపోయారని అన్నారు. ఇప్పటికైనా త్వరితగతిన అధ్యయనాలను పరిశీలించి ఎస్సీ వర్గీకరణ నియామకాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతిగౌడ్

నవతెలంగాణ - ములుగు

పార్లమెంటు సభలో అంబేద్కర్‌ను అవమాన పరిచేలా మాట్లాడిన కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందు క్షమాపణ చెప్పాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతిగౌడ్ డిమాండ్ చేశారు. లేదంటే రాజీనామా చేయాలని కోరారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి పసులోది ముఖేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ లేకుంటే అమిత్‌షా ఎక్కడ అని, రాజ్యాంగ ప్రకారమే పార్లమెంటులో అడుగుపెట్టిన అమిత్‌షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేకుంటే అమిత్ షా కేంద్ర మంత్రి అయ్యేవాడా అని అన్నారు. అంబేద్కర్ దయవల్లే రిజర్వేషన్లు పార్లమెంటులో మాట్లాడే స్వేచ్ఛ లభించిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ సమానత్వం కలిగి ఉండడానికి కారణం అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ములుగు జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్, సామాజిక న్యాయ పోరాట వేదిక ఉపాధ్యక్షులు గంగారపు రాజు, కార్యవర్గ సభ్యులు గంగారపు అన్వేష్, ఎర్రబెల్లి రమేష్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, బీఆర్ఎస్ మండల నాయకులు రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కోగిల మహేష్

నవతెలంగాణ - ములుగు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చిత్తశుద్ధి ఉంటే అమిత్‌షాని వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కోగిల మహేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్లమెంట్‌లో జరిగిన జెమిలి ఎన్నికల చర్చ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నమన్నారు. అంబేద్కర్‌ని తలుచుకునే బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గంలో చోటైన లభిస్తుందనడం అమిత్ షా వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఆ వ్యాఖ్యలు తక్షణ మే వెనక్కి తీసుకొని పార్లమెంటు ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహ పాదాలపై పడి క్షమాపణ అడగాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు నరేంద్ర మోడీ అంబేద్కర్ గురించి వారి గొప్పతనం గురించి చెప్పడం కపట నాటకమని, ఎప్పటికైనా బిజెపి పార్టీ మనవాద పార్టీ అని అందరూ దళితులు గమనించాలని అన్నారు. అమిత్ షా ఈరోజు నువ్వు పదవి అనుభవిస్తున్నావంటే దానికి కారణం డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఈరోజు కేంద్ర ప్రభుత్వం లో బీజేపీ అధికారంలో ఉండి పాలన చేస్తుందంటే దానికి కారణం అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే బుద్ధి చెప్తామని కోగిల మహేష్ హెచ్చరించారు.

అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం

మాల మహానాడు జిల్లా కో కన్వీనర్ గుండాల రఘు

నవతెలంగాణ - ములుగు

అక్రమ అరెస్టులని తీవ్రంగా ఖండిస్తూన్నామని మాల మహానాడు జిల్లా కో-కన్వీనర్ గుండాల రఘు అన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షెడ్యూల్ కులాలను వర్గీకరిస్తామని ప్రకటన చేయగా దానికి బదులుగా రాష్ట్రంలోని మాల, మాల- ఉపకులాలు అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించడంతో బుదవారం అర్ధరాత్రి ములుగు జిల్లాలో మాల సింహాలను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో, వివిధ మండలాలలో, వివిధ గ్రామాలలో ఎంతో మందిని మాల సోదరులను అరెస్టు చేసినట్టు తెలియ. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. అరెస్టైన వారిలో మాలల ఐక్య వేదిక జిల్లా కో కన్వీనర్ గుండాల రఘు, కంకణాల శ్యామ్ బోగం కుమారస్వామి, బోగం కిరణ్, మాధారి భద్రయ్య ఉన్నారు.

21న సీఎం కప్ జిల్లా కారట్ సెలక్షన్స్

డీవైఎస్ఓ తుల రవి

నవతెలంగాణ- ములుగు



ఈనెల 21న ములుగు జిల్లాలోని బండారుపల్లి రోడ్డు గిరిజన భవన్‌లో సీఎం కప్-2024 ములుగు జిల్లా కరాటే సెలక్షన్స్ నిర్వహిస్తు న్నామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి గురువారం తెలిపారు. ఈ కరాటే క్రీడల కన్వీనర్‌గా జగ్గన్నపేట ఫిజికల్ డైరెక్టర్ అజ్మీరా రాజును నియమించినట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 8500876033, 9440915293లో సంప్రదించాలని ఆయన కోరారు.

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం

- **యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అశ్విన్ రాథోడ్**
- **యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్సార్ ఖాన్**

నవతెలంగాణ - ములుగు



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, డైట్ చార్జీలను పెంచుతూ విద్యార్థులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అశ్విన్ రాథోడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఇస్సార్‌ఖాన్ అన్నారు. మంత్రి దనసరి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు గురువారం వెంకటాపూర్(రామప్ప) మండలంలోని బూరుగుపేట గ్రామంలోని బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలను యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలకు డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. గురుకుల ఉపాధ్యాయులను పాఠశాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అభివృద్ధి కావాలంటే పైస్థాయికి చేరవేసి, ముందడుగు వేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అనుకున్న కళాశాలలో సీట్స్ ఇప్పిస్తామని వెల్లడించారు. మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేసుకుని భోజనంను కూడా పరిశీలించారు. అనంతరం ప్రహరీ, ఇతర అంశాలపై చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, జిల్లా యూత్ కార్యదర్శి ప్రంజల్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి నేపాల్ రావు,యూత్ జిల్లా కోశాధికారి అన్వేష్, యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు పూసాల పవన్, ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు కాసర్ల రాజు పటేల్, వెంకటాపూర్ మండల యువజన నాయకులు ఖాజా, నాగరాజు, జిల్లా,మండల యువజన, తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలి

- **తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మకంటి రమేష్‌వర్మ**

నవతెలంగాణ - ములుగు



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ చేసి ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్‌వర్మ కోరారు. బుధవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కమిషన్ సభ్యులు ఏర్పాటు చేసిన బహిరంగ విచారణకు బొమ్మకంటి రమేష్ వర్మ హాజరై ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి లేఖ అందజేశారు. ఎస్సీలలోని 59 కులాల్లో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా అత్యధిక జనాభా శాతం కలిగిన మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాదిగల తర్వాత ఉన్న మాల కులస్తులు త క్కువ జనాభా శాతం కలిగి ఉన్నప్పటికీ రిజర్వేషన్ ఫలాలు అత్యధికంగా పొందుతున్నారు. దీని వల్ల మాదిగలు అధికశాతం ఉన్నప్పటికీ రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఆయా రాష్ట్రాలు ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఏబిసిడి వర్గీకరణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వెంటనే అమలుపరచాలని కోరారు. ఆయన వెంట చుక్క మురళి, జై భీమ్ ఉన్నారు.



సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

- **అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేత**

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగులు 10వ రోజు సమ్మెలో భాగంగా గురువారం పోస్టాఫీస్ ధర్నా చౌక్ వద్ద నుండి ర్యాలీగా వెళ్లి ములుగు బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆలోపు పే స్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సిసిఎల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యా శాఖలో విలీనం చేయాలని అన్నారు. పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా రూ.10లక్షలు, ఆరోగ్య భీమా రూ. 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, జయ వసంత లక్ష్మి, అంబికా, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత,తిరుమల, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు, సుబ్బారెడ్డి, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన కాలే సంపత్ రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గురువారం స్థానిక నాయకులతో కలిసి అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు అంకుష్ కుమారుడు సాజిద్‌కు యాక్సిడెంట్ కాగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. జిల్లాలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం గ్రామశాఖ అధ్యక్షుడు గంద్రత్ దామోదర్, మాజీ సర్పంచ్ దాసరి రమేష్, ములుగు మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అంకూస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, బండారి రమేష్, కొమ్మురాజు వెంకన్న, సుధమల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

- **సద్వినియోగం చేసుకోవాలి**
- **ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న**

నవతెలంగాణ- ములుగు



నేటీ డైయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలనీ టీజీఎస్ ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న గురువారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 11:00 గంటల నుండి 12.00 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ములుగు, ఏటూరునాగారం, మంగపేట, చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి ప్రయాణికులు ఎవరైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి సలహాలు సూచనల కోసం 9959226048లో సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.



అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు సహించడం

నవతెలంగాణ-గీసుగొండ

అంబేద్కర్‌పై అనుచిత వాక్యలు చేస్తే ఊరుకునేది లేదని ఎంసిపిఐయు కేంద్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమార్ స్వామి అన్నారు. గీసుకొండ మండలంలోని వచ్చాపురంలో నర్సంపేట-వరంగల్ హైవేపై ఎం సిపిఐయు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. మతం పేరుతో మనుషులను విభజించి మంత్రి అయి మనువాద బుద్ధిని చూపించాడని అన్నారు. వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎంసీపిఐయు పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకం సంధ్య, మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్, కమిటీ సభ్యులు సోమిడి రవి, ఆదినారాయణ, సాయిరాం లలితా, రాజమౌళి, సుధాకర్ రెడ్డి బీరయ్య ,వీరలక్ష్మి ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కేంద్ర మంత్రివర్గం నుండి హెూం మంత్రి అమిత్ బర్త్ రఫ్ చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై హెూం మంత్రి చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ గురువారం ఖిలా వరంగల్ పడమర కోటలో న్యూ డెమోక్రసీ ప్రజాసంఘాల నాయకులు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు రాచర్ల బాలరాజు, ఎలకంటి రాజేందర్, సుద్దాల నాగరాజు, గంగుల దయాకర్, మైదం సంజీవ, మోహన్, పాలకుర్తి సత్యం, మైదం పాణి, బండి కుమారస్వామి, హరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్, తదితరులు పాల్గొన్నారు..

పర్వతగిరి : మనువాద మతోన్మాదంతో నెత్తికెక్కి మాట్లాడిన మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అహంకారంతో కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.



ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేటలో అయ్యప్ప మహపడిపూజ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామానికి చెందిన భూషబోయిన కొమురయ్య ఇంటి వద్ద మధ్యాహ్నం మహాపడి పూజ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహపడిపూజ మహెూత్సవానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం భూషబోయిన రాజేష్-తేజశ్రీ, భూషబోయిన సతీష్-స్రవంతిల చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, సూపర్వైజర్ శివకుమార్, పెద్దసంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : పట్టణంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవోపేతంగా య్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పాలు ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ధరణి స్థానంలో భూ భారతి హర్షనీయం

మండల యూత్ అధ్యక్షులు రమేష్‌నాయక్

నవతెలంగాణ-సంగెం

ధరణి స్థానంలో తెలంగాణ భూ భారతి తీసుకురావడం శుభ పరిణామమని, అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోతు రమేష్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో అనేక లోటుపాట్లు ఉండేవని తద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి తో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. రైతులకు ఉచితంగా న్యాయ సలహాలు న్యాయపరమైన అంశాల కోసం ల్యాండ్ ట్రిబ్యునల్‌ను ఆర్డీవో కలెక్టర్ స్థాయిలో అప్పీలు వ్యవస్థను తీసుకురావడం హర్షణీయమన్నారు. 2014 జూన్ 2కి ముందు సాదాబైనామా కొనుగోళ్ల క్రమబద్ధీ కరణకు అంగీకారం తెలపడం స్వాగతించదగ్గ విషయమన్నారు.కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజా ప్రయోజనాల కోసం ఆలోచించే పార్టీ అని ప్రస్తుత ప్రజాపాలనలో నిత్యం ప్రజల బాగు కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్,గోవర్ధన్, నాగేశ్వరరావు, కుమార్, రామన్న రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ఇండ్లు లేని ప్రతి వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రతి వికలాంగునికి అందించాలని సీనియర్ అసిస్టెంట్ శైలజకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వికలాంగులకు స్త్రీ, పురుషులు అనే భేద లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు సముచిత స్థానం కల్పించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగస్వాములను చేసి వికలాంగులు అందరూ సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆర్థిక వనరులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల రమేష్, బట్టు సాంబయ్య, జాటోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

నవతెలంగాణ-ఖానాపురం



విద్యార్థులు ఆపద వచ్చినప్పుడు తమను తాను రక్షించే విధంగా మార్షల్ ఆర్ట్స్ తో పాటు పలు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు అశోక్ నగర్ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిబంధన అనుగుణంగా చదువుతో పాటు విద్యార్థులను తమను తాము రక్షించుకునే విధంగా కరాటేతో పాటు పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్టు వారు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినులు తమ పాఠశాలలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఆత్మస్థైర్యంతో పాటు, క్రమశిక్షణ పెంపొందించుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల సిహెచ్ పద్మావతి, సారంగపాణి, సరస్వతి, రాజేందర్, బాలాజీ, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడటంతో పార్టీ నుండి బహిష్కరణ

సీపీఐ(కం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్టీలో ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించినందున ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్‌లను పార్టీ నుండి బహిష్కరించినట్లు సిపిఐ (ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య తెలిపారు. ఈమేరకు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రంగయ్య మాట్లాడుతూ బహిష్కరణ వ్యతిరేకిస్తూ పార్టీపై అనేక తప్పుడు ఆరోపణలకు పాల్పడడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే మాపై ఆరోపణలు చేసి పార్టీ నుండి తొలగించారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని అన్నారు. రామస్వామి, సాగర్‌లపై వచ్చిన అవినీతి అక్రమాలపై పార్టీ రాష్ట్ర కమిటీ ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ వేసి పది నెలల పాటు లోతైన విచారణ జరపగా విచారణలో వీరిపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిజమేనని నిజనిర్ధారణలో తేలిందన్నారు. అనంతరం వారికి పార్టీ పద్ధతిలో నోటీసులు ఇచ్చి సంజాయిషీ కోరగా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. వీరు పై కమిటీకి, కేంద్ర కంట్రోల్ కమిషన్‌కు లేఖలు పెట్టుకున్న వారు కూడా నిర్ధారించి రామస్వామి, సాగర్‌లపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిజమేనని నిర్ధారణ కావడంతో పార్టీ క్రమశిక్షణ చర్యలలో భాగంగా వారిని తొలగించడం జరిగిందన్నారు. వాస్తవాలను కప్పిపుచ్చుతూ పార్టీలో కొంతమంది నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారి ఒత్తిడి మేరకే మమ్ములను పార్టీ నుండి బహిష్కరించాలని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీ అంటే నీతి నిజాయితీ కలిగిన పార్టీగా క్రమశిక్షణ కలిగిన ఒక ప్రజా పార్టీగా ప్రస్తుతం ప్రజలలో గుర్తింపు ఉందన్నారు. నిబద్ధతను విలువలను కాపాడుకోవడం కోసమే పార్టీ క్రమశిక్షణ చర్యలకు పూనుకుందన్నారు. ఇప్పటికైనా పార్టీ నుండి బహిష్కరణకు గురైన వారు ఈ దుష్ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు.

ఎంపీహెచ్ఏ (ఎఫ్) రాత పరీక్షను నిలిపేయాలి

వరంగల్ జిల్లా అధ్యక్షురాలు సుజాత

నవతెలంగాణ-వరంగల్



ఈ నెల 29న జరగనున్న ఎంపీహెచ్ఏ(ఎఫ్)రాత పరీక్షను నిలిపి వేయాలని ఎంపిహెచ్ఎఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ జిల్లా కార్యాలయం ఎదుట ఎంపిహెచ్ఏ(ఎఫ్) ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 48 గంటల పాటు నిరసన చేస్తున్నామని తెలిపారు. మేమో నెంబర్ 7716/జ/2023-1 తేదీ 2 సెప్టెంబర్ 2023 అన్ని రకాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రిక్రూట్మెంట్ అధ్యయనం కొరకు ప్రభుత్వం వేసిన త్రీసభ్య కమిటీ ఉత్తర్వులు 26 నవంబర్ 2024న వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ అధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. 20 ఏళ్ల పైన సెకండ్ ఏఎన్ఎం, ఈసిఏఎన్ఎమ్స్, ఆర్ సి హెచ్ ఏఎన్ఎం, హెచ్ ఆర్ డి ఏఎన్ఎం, అర్బన్ ఏఎన్ఎం, అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం, మొదలైన స్కీముల్లో పనిచేస్తున్నారు. 46 నుండి 60 ఏళ్ల వయసు పైబడిన వారు పోటీ పరీక్షలు రాసే పరిస్థితి లో లేరని అన్నారు. దశాబ్దాల నుండి ఎలాంటి రాత పరీక్ష లేకుండా సర్వీసుల క్రమబద్ధీ కరణ కోసం చేసిన పోరాటాలు సమ్మెలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం వ్రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయుటకు గాను వైద్య ఆరోగ్యశాఖలో గల ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన త్రిసభ్యా కమిటీ ఏర్పాటు చేసింది.ఈ కమిటీ ఎలాంటి చర్యలు జరపకుండానే పాత నోటిఫికేషన్ రాత పరీక్షకు తేదీ ప్రకటించడంతో ఏఎన్ఎంలో ఆందోళన చెందుచున్నామని అన్నారు. ఉన్నతాధికారులతో కూడిన త్రీసభ్య కమిటీ చర్యలు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. 200మంది ఏఎన్ఎం సిబ్బంది నిరసనలో పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

ఎంపిడిఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో శంకర్‌నాయక్ సూచించారు. మండలంలోని పర్వతగిరి, కల్లెడ, బూరుగుమల్ల, దౌలత్‌నగర్ గ్రామాలను గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు రోజుకు 30నుండి 50ఇళ్ల వరకు పూర్తి చేయాలని సర్వేను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశిలిచ్చారు. ఆయనతో పాటు ఎంపీఓ పాక శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.



పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం కింద మాఫీ కాని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రైతులు ఆందోళన చెందొద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి రైతు రుణ మాఫీ పథకం వివరాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటెం సుధాకర్, వర్ధినేని పాపారావు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో సామాన్య రైతులకు మేలు

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూక్య కస్నానాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతితో సామాన్య రైతులకు ఎంతో మేలు కలుగుతుందని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూక్య కస్నానాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ భూభారతి చట్టం చేయడం హర్షణీయమన్నారు. భూ భారతి తో భూమి పై హక్కుల రికార్డ్ చట్టం 2024 కొత్త ఆర్.ఒ.ఆర్.చట్టం-రైతులకు చుట్టం అనే నినాదంతో భూధార్, గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు, చట్టబద్ద హక్కుల నమోదు, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం, సాదా బైనామాల క్రమ బద్ధీకరణ, పకడ్బందీగా మ్యూటేషన్, భూ రికార్డుల సవరణ, భూ హక్కుల కల్పన ద్వారా తెలంగాణ రైతులకు ఎంతో మేలుచేస్తుందని తెలిపారు.

ఆజాంజాహి మిల్లు భూములు కాపాడాలి

ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ ఆజాం జాహి మిల్లు కార్మిక సంక్షేమ భవ నం స్థానంలో ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలని ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో బల్దియా కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 90లో 12గుంటల భూమిలో కార్మిక భవన్ నిర్మాణం చేయడం జరిగింది మున్సిపాలిటీ నుండి హౌస్ నెంబర్ 11-15- 14 న్యూ నెంబర్ 11- 15- 33 భవన నిర్మాణం చేసుకునేటప్పుడు మూడవ తారీకు 11వ నెల 1959 మున్సిపాలిటీ నుండి పర్మిషన్ ఇచ్చినారు. ఈ కార్మిక భవనాన్ని నగర వ్యాపార వేత్త కోసం పుల్లయ్య షాపింగ్ మాల్ యజమాని కాసం ఓం నమశ్శివాయ అనే అతను 2- 9- 24 భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఓనర్ నుండి 2023 పర్మిషన్ ఉందని పాత కార్మిక భవనాన్ని కూల్చివేసి నిర్మాణం చేపడుతున్నాడు. జీ డబ్ల్యుఎంసీ నుండి ఇచ్చిన పర్మిషన్ రద్దుచేసి నిర్మాణ పనులు ఆపాలని వామపక్ష కార్మిక ప్రజాసంఘాల ఐక్యవే దిక నుండి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్య కార్మిక ప్రజాసంఘాల నాయకులు సింగారపు బాబు, నళిగంటి రత్నమాల, పనస ప్రసాద్, సుంచు జగదీశ్వర్, సుమన్, ఎంఎల్ బండి కోటేశ్వర్, బి రమాదేవి, దయాకర్, ఇనుముల శ్రీనివాస్, ఐతనం నగేష్, జనగాం కుమారస్వామి, కామ్పల్లి ప్రవీణ్, అరురి కుమార్, ఆవుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్‌కు వినతి

నవతెలంగాణ-వరంగల్



జనాభా దమాషా ప్రకారం ఎస్సీ, 59 కులాలకు సమూచిత న్యాయానికై తెలంగాణ ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్‌కు ట్యానరీ, లేదర్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ వెజ్ బోర్డ్ చైర్మన్ జన్ను జకర్యా, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తూరి యాకెందర్, ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్, కోశాధికారి జె.ఇ ప్రసాద్ విజ్ఞప్తి చేసారు.తధనంతరం జకర్యా మాట్లాడుతూ భారతరత్న డాబిఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగంలో పొందుపరచిన ఎస్సీ రిజర్వేషన్ లను తెలంగాణలోని 59 కులాలకు చెందాల్సి ఉండగా కేవలం మాల కులస్తులు మాత్రమే దశబ్దాలుగా అనుభవిస్తున్నారు. దాని వలన గత 30 ఏళ్లుగా ఎస్సీ ఏబీసీడీలు గా విభజించి సామజిక న్యాయం జరగాలని చట్ట బద్ద పోరాటాలు చేస్తూ ఉద్యమాలు నిర్వహించి తద్వారా రాష్టపతి, భారత ప్రధానితో పాటు నాటి ఉమ్మడి రాష్ట్రంలో నేటి తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ జరపాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు.

వర్ధన్నపేట : ఏబీసీడీ వర్గీకరణకు సహకరించాలని మాజీ జస్టిస్ శమీమ్ అక్తర్‌కు ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు ఏంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి తెలిపారు. ఈ సందర్భంగామాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి మాట్లాడారు. ఎస్సీలలో ఉన్న మిగతా 58 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ కోరుకున్న సమ సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్లో మాజీ జస్టిస్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జోగుల కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కంజర్ల. భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి. మురళి ఉపాధ్యక్షులు సదరం రామారావు ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్త కార్యదర్శి కన్నాల రవి, కోశాధికారి గాదె నవీన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, మధు, బాబు, కార్యదర్శులు వడ్డేపల్లి .రాజు, బొక్క.రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : జనాభా తమాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ గురువారం ఎస్సీ నాయకులు హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ కోసం నియమించిన రిటైర్డ్ జస్టిస్ షమిమ్ అక్తర్ కమిటీకి వర్గీకరణను జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేసి మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అవకాశాలు వచ్చేలా వర్గీకరణ చేయ్యాలని వినతి పత్రం అందజేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పర్వత మండల ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఏఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

పీఆర్టీయూ మండల శాఖ సంఘీభావం

నవతెలంగాణ-నల్లబెల్లి

గడిచిన 10రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, అందరిని రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని పలు అంశాల సాధనకు ఏకశిలా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న అందర గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జిలను ధరించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పే స్కేల్ చెల్లించి, రెగ్యులర్ చేసి, హెల్త్ కార్డులను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వసంత, మేడపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రాష్ట్ర బాధ్యులు సతీష్ కుమార్, బద్రీనాథ్, నాగరాజు, రవీందర్ రాంనర్సయ్య రామస్వామి, జిల్లా బాధ్యులు సతీష్, బిక్షపతి, వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

మంద సంజీవ మృతి తీరని లోటు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన ఎంసిపిఐయు మండల కమిటీ సభ్యులు మంద సంజీవ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రజాసాహెబ్ అన్నారు. అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికయల ఓంకార్ గారితో కలిసి అనేక కమ్యూనిస్టు ప్రజా ఉద్యమాలలో మంద సంజీవ ముందున్నారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా కడవరకు నిలిచిన కమ్యూనిస్టు పోరాట ఉద్యమ స్ఫూర్తి సంజీవ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగల రాగసుధ, నాగేల్లి కొమురయ్య, దామ సాంబయ్య, మార్తా నాగరాజు, బొడిగె సమ్మయ్య తదితరులు పాల్గొని పూలమాలవేసి నివాళులు అర్పించారు.

నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే నాగరాజు లక్ష్యం

మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు అభివద్ధి చెందాలన్నదే వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ధ్యేయమని, అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధిపై గలమెత్తిన ఏకైక నాయకుడు కేర్ నాగరాజు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ అభివద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఏడాదిలో రెండుసార్లు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత పాలకులు కీలక అంశాలపై చర్చ, కాంట్రాక్టు పనుల కోసమే పరితపించారన్నారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటినుండి నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,జిల్లా నాయకులు శ్రీపాద సతీష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో రెండుసార్లు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తి చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐనవోలు మండలంలోని పెరుమాండ్ల గూడెం గ్రామానికి చెందిన రైతులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన అంశాన్ని లేవనెత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారని,ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, ప్రభుత్వం చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరినట్టు తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజుకు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బిఆర్ఎస్,బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు గుప్పించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సతీష్, శ్రీపాద సతీష్, తూల్ల రవి, మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్,కొండేటి మధుకర్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 10
మహబూబాబాద్
శుక్రవారం డిసెంబర్ 20, 2024 www.navatelangana.com



ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు

ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయాధికారి తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల వ్యాపారులు రైతులు కొన్న ప్రతి సరుకు విధిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. దుకాణ యజమానులు రికార్డ్స్ ఎప్పటికప్పుడు సరిగా నిర్వహించాలన్నారు. అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాపులో సరుకుల వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటు చేసి దానిపై రేట్లు వేయాలని ఆదేశించారు. నిషేధిత వస్తువులు అమ్మ రాదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో భాస్కర్, ఏ ఈ ఓ వినయ్, వర్మ పాల్గొన్నారు.



పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-గార్ల

పెన్షనర్లకు రావాల్సిన బకా యిలను ప్రభుత్వం ఏక మొత్తంలో చెల్లించాలని గార్ల-బయ్యారం మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుడి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మంకిడి వీరభద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్స్ పితామహుడు నకారకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈహెచ్ఎస్. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులను కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత చికిత్సకు వినియోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నూతన పెన్షన్ రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి వీరునాయక్, గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ, జిల్లా నాయకులు హనుమంత్ ప్రసాద్, నారాయణ ప్రసాద్, జవ్వాజీ నర్సింహరావు, వెంకటరెడ్డి, వెంకటయ్య చారి,జి అనంత రాములు, యాదగిరి, సుశీల,వి. శ్రీనివాస్, బి వెంకటేశ్వర్లు, కళావతి, ఎస్. కవిత తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

18ఏండ్లుగా విద్యాశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎస్సి ఉద్యోగుల సమ్మెకు రాజకీయాలకతీతంగా మానవ దృక్పథంతో సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ మాన్ వెంకన్న, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు వికలాంగుల పిల్లల తల్లిదండ్రులు, బార్ అసోసియేషన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల పిల్లల తల్లిదండ్రులు వికలాంగులు సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు వీరన్న, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కీసర పద్మాకర్‌రెడ్డి, న్యాయవాదులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

పెద్దవంగర : సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల నాయకులు వేముల సంతోష్, గంగారపు స్రవంతి, ఏదునూరి నిరంజన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో వారు పాల్గొని, వినూత్న రీతిలో ఖాళీ టీ కప్పులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులందరిని తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. అప్పటి వరకు పే స్కేల్ అమలు చేయాలని, ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. పదవీ విరమణ చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



బైండ్ల కులస్తులను బి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలి

బైండ్ల కులం రాష్ట్ర కార్యదర్శి జీలకర్ర యాలాద్రి

నవతెలంగాణ నెల్లికుదురు

బైండ్ల కులస్తులు అందరిని బీ గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషనర్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రాన్ని అందించినట్లు బైండ్ల కులం రాష్ట్ర కార్యదర్శి జిలకర యాలాద్రి తెలిపారు. గురువారం హనుమకొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషనర్ డాక్టర్ జస్టిస్ షమీముకు సమస్యలపై వివరించి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైండ్ల కులంలో ఎంతోమంది కడు బీద కుటుంబంకు చెందిన వారు ఉన్నారని, బైండ్ల కులాన్ని బి గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బైండ్ల కుల సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ గంగుల శ్రీనివాస్, జిలుకర కృష్ణాకర్, రాష్ట్ర నాయకులు వనం ఏకాంతం, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడితే అరెస్టులు తగవు

నవతెలంగాణ-నెల్లికుదురు

హక్కుల సాధన కోసం కోసం శాంతియుతంగా పోరాడుతుంటే పోలీసుల చేత అక్రమ అరెస్టు చేయించడం తగదని జాతీయ మాల మహానాడు కార్యదర్శి ఆశోద భాస్కర్, రాష్ట్ర నాయకుడు దాసరి ప్రకాష్ మాధురి ప్రశాంత్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళు న్న మాలమహానాడు నాయకులను అరెస్టు చేయడం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీంకోర్టు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అరెస్టు అయిన వారిలో మాల జర్నలిస్టు ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొడ్డు అశోక్, మహబూబాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి చధల యాకాంతం, నెల్లికుదుర్ మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం శివారులో ఉన్న మదర్సాఅరేబియా ఇమ్దాదుల్ ఉలూమ్(బాలురఉర్దూ పాఠశాల)లో గురువారం నన్నె సాబ్ మరియు గౌసియా బేగం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్-కేకే బ్రదర్స్ అండ్ కేకే ఇన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్-ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర ఉర్దూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే బ్రదర్స్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి మసీదు- మదర్సాలలో క్యాలెండర్స్ మా సంస్థ ద్వారా ఫ్రీగా వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్స ప్రిన్సిపాల్ బది ఉజ్జమా నోమని, వసీం,అఫ్జల్, రజబ్ అలీ, సయ్యద్ లతీ ఫ్,మక్సూద్,ఖాసిం,యాకూబ్ పాషా,షేక్ హబీబుద్దీన్, సయ్యద్ సర్వర్, గౌస్ మత పెద్దలు పాల్గొన్నారు.

ఇస్కాన్ సేవలు అభినందనీయం

ప్రపంచ శాంతికి ఇస్కాన్ దిక్సూచి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



శాంతి, ప్రేమ, దైవ తత్వాన్ని బోధిస్తున్న ఇస్కాన్ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బుధవారం రాత్రి మానుకోటలో బస చేసిన ఇస్కాన్ ప్రతినిధులను కలిసి భగవద్గీత గ్రంథాన్ని, ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ నిరంతరం మనిషి ఎదుర్కొనే జీవన సంఘర్షణలకు భగవాన్ శ్రీకృష్ణుని బోధనలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. నిత్యం యుద్ధాలతో కరువుకాటకాలతో తల్లడిల్లుతున్న ఎన్నో దేశాల్లో ఇస్కాన్ అసామాన్య సేవలందిస్తోందని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా 156 దేశాల్లోని పేద ప్రజలకు ఆకలిని తీరుస్తూ ఆపన్న హస్తం అందిస్తున్న గొప్ప మానవతావాద ధార్మిక సంస్థ ఇస్కాన్ అని అన్నారు. కుటుంబాన్ని వదిలి ప్రపంచ శాంతికై పరితపిస్తూ మానవ విలువలకు అద్దం పడుతున్న ఇస్కాన్ ప్రతినిధులపై ఈమధ్య కొన్ని దేశాల్లో దాడులు చేస్తూ దేశద్రోహం ముద్ర వెయ్యడం దారుణమన్నారు. ప్రపంచ శాంతికి ఇస్కాన్ దిక్సూచి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కొండి సాయికిరణ్ నేత, నారాయణ్ సింగ్ తో పాటు ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీం పని తీరుపై అవగాహన

బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు

మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళల భద్రత షీ టీం లక్ష్యమని బాలికలను వేధింపులకు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద తెలిపారు. గురువారం అక్షర కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో షీ టీం ఎస్సై సునంద సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి అవగాహన కల్పించారు. ఎస్ఐ కరుణాకర్ ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని, చదువుకునే పాఠశాలలో కానీ బయట గాని ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించిన, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712656935 సమాచారం అందించాలని సూచించారు. ఈ సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కం హెచ్ఎం బిజు పీటర్, అధ్యాపక సిబ్బంది 160 మంది విద్యార్థిని విద్యార్థులు,షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి,రమేష్ భరోసా సిబ్బంది జోష్న, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ పాల్గొన్నారు.



కేరళపై కేంద్రం కక్ష సాధింపు వీడాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణి వెంటనే మానుకోవాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం డిమాండ్ చేసింది. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన కేరళ సంఘీభావ సభలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంట ఉపేందర్, అల్వాల వీరయ్య,గునగంటి రాజన్న మాట్లాడారు. తుఫాన్ సందర్భంగా కేరళ రాష్ట్రంలో వరదల వల్ల వేలాదిమంది నష్టపోతే కేవలం ఒక పైసా కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఆ ప్రభుత్వం పట్ల కక్ష సాధింపు ధోరణి వహించడం కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తగదని పేర్కొన్నారు. దేశంలో విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలు లో ముందంజలో ఉన్న కేరళ ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి వెంటనే మార్చుకోవాలని కోరారు. తక్షణమే కేరళకు రావాల్సిన అన్ని రకాల నిధులను వెంటనే మంజూరు చేయాలని, లేనిచో దేశ వ్యాపితంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సభలో నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, నల్లపు సుధాకర్, తోట శ్రీనివాస్, పల్లా ప్రభాకర్‌రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.



కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 22న వరంగల్‌లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ మధ్యాహ్నం 3గంటలకు జరగనున్న కాకతీయ కథనభేరిని జయప్రదం చేయాలని టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి. వీరునాయక్, గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ కోరారు. కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి-పాత పెన్షన్ విధానాన్ని కొన సాగించాలనే డిమాండ్‌తో వరంగల్‌లో జరిగే సభను జయప్రదం చేయాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పెన్షనర్లతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం వలన ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య శ్రీకాంత్ నాయక్,మండల సిపిఎస్ ప్రధాన కార్యదర్శి అడపాల ప్రసాద్ రావు, అధ్యాపకులు ఐ. చాంప్ల నాయక్, బి.జోగ్య నాయక్, వేముల రవీందర్, సిహెచ్ సత్యనారాయణ, శ్రీనివాస్, జి రాంబాబు, రాజశేఖర్, జి.శ్రీనివాస్,ఎ.కిషన్ నాయక్, బి.రమేష్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ నూతన ఎస్ఓగా సోమలక్ష్మి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నూతన స్పెషల్ ఆఫీసర్‌గా జె.సోమలక్ష్మి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ స్పెషల్ ఆఫీసర్‌గా పని చేసిన నీలిమ బదిలీపై బయ్యారం కేజీబీవీకి వెళ్లగా ఆమె స్థానంలో సోమ లక్ష్మిని నియమించారు. ఈ మేరకు గురు వారం నూతన స్పెషల్ ఆఫీసర్ సోమలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్ఓకు కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

ఆంగ్ల ప్రతిభ పరీక్షలను విజయవంతం చేయాలి

ఎల్టా జిల్లా ప్రధానకార్యదర్శి భయగాని రామ్మోహన్

నవతెలంగాణ-మరిపెడ



ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఆంగ్ల ప్రతిభ పరీక్షలు ఈ నెల 20న మ ం హ ా బ ూ బా బా ద్ లో నిర్వహిస్తున్నట్లు ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి భయగాని రామ్మోహన్ గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఎనిమిదవ, తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రాథమిక కమ్యూనికేషన్ సామర్థ్యాల నుండి ఉన్నత-స్థాయి అభిజ్ఞా విద్యా నైపుణ్యాల వరకు అనేక రకాల నైపుణ్యాలను మెరుగుపరచడానికి విద్యార్థుల కోసం ఆంగ్ల ఒలింపియాడ్‌ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇలాంటి ఈవెంట్ లక్ష్యం ఆంగ్లంలో విద్యార్థుల నైపుణ్యాన్ని అంచనా వేయడమే కాకుండా భాష, సాహిత్యం సమర్థవంతమైన కమ్యూనికేషన్‌పై లోతైన అవగాహనను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ జిల్లా పరిషత్, మోడల్, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపల్ స్పెషల్ ఆఫీసర్స్ హెడ్ మాస్టర్స్ వారి వారి పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులకు సహకరించి ఆంగ్ల ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని రామ్మోహన్ కోరారు.



విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం జెడ్‌పిఎస్ఎస్ ఎల్లంపేట ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కొండం సత్యనారాయణ అందజేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సత్యనారాయణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, ఇటీవల ఇదే పాఠశాలకు లక్ష రూపాయలు ప్రకటించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ తెలిపారు. ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కొండం సత్యనారాయణ మాట్లాడుతూ, ఎస్ఎస్సి పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని విడి, ఇష్టపడి చదివి పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో మీ అభ్యున్నతి కోసం పూర్వ విద్యార్థులుగా మా వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్ వీరేందర్ ,నవీన్, రమేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 20 శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్టు తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి పద్మావతి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయా రూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్‌లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలు ఫోన్ 9959226053 నెంబర్కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.



21న మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాని కోరుతూ ఈ నెల 21న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న, మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి కాంపెల్లి కోరారు. గురువారం మానుకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతన 26వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్‌లను తక్షణమే పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్నంది కృష్ణ, పుచ్చకాయల ఎల్లయ్య, మనోహర్, పద్మ లక్ష్మి, వీరన్న సుజాత, వెంకన్న, సైదులు, శ్రీధర్, మనోహర్, రాము, వెంకటేష్, రాజు సునీత పాల్గొన్నారు.



ఎస్సైని సన్మానించిన బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-గార్ల

స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా సబ్‌ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె రియాజ్‌పాషాను బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషనుకు వివిధ సమస్యలపై వచ్చే సామాన్య ప్రజలకు న్యాయం అందేలా కృషి చేయాలని కోరారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, చరణ్,తదితరులు పాల్గొన్నారు.



సీఎంకప్ జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం సీఎంకప్ 2024 మహబూబాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా కేసముద్రం ఎంపీడీవో క్రాంతి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 60మంది క్రీడాకారులు పాల్గొన్నారని వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సుంకం రవి పాఠశాల ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, సత్యనారాయణ ,కుమారస్వామి ,శ్రీనివాస్, హాకీ కోచ్ ప్రవీణ్, సందీప్‌లు తదితరులు పాల్గొన్నారు.



తాను ఎవరి భూమి ఆక్రమించలేదు..!

-నిరూపిస్తే నా భూమి వదులుకుంటా ?

గుండెపూడి గ్రామ రైతు గడ్డం వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ శివారులో తాను ఓ వ్యక్తి భూమి ఆక్రమించినట్లు నాపై తప్పుడు ప్రకటన చేశారని నేను ఎవరి భూమి ఆక్రమించలేదని ఒకవేళ ఆక్రమించినట్లు నిరూపిస్తే నా భూమి వదులుకుంటానని గుండెపూడి గ్రామానికి చెందిన గడ్డం వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన వ్యవసాయక్షేత్రం వద్ద విలేకరులతో మాట్లాడుతూ 2013లో బొజ్జనాయక్ నుండి 22గుంటల భూమి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు.ఆ భూమి గర్రెపల్లి వీరయ్య పేరు మీద పట్టా ఉందని సాదాబైనామాలో దరఖాస్తు చేసుకున్నా పేరు మార్పిడి జరగలేదని తెలిపారు. 38గుంటల భూమి గర్రెపల్లి వీరయ్య వద్ద నుంచి గతంలోనే కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. పూర్వం డొంకదారి ఉండేదని ఆ దారిని చెడిపేసి పక్కనున్న రైతే గెట్ టు రాళ్లను పీకేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమి అక్రమంగా ఆక్రమించుకొని హద్దురాళ్ళు తీసేసిన వారిపై పోలీస్ కేసు పెట్టినట్టు తెలిపారు.కోర్టు కేసులో కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా గ్రహించి జరిగిన తప్పులను ఒప్పుకోవాలని ఆయన హితువు పలికారు.

అక్రమ అరెస్టులు తగవు

నవతెలంగాణ-గార్ల

గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం అధ్వర్యంలో జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న జి.ఎం.పి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మడి గోవింద్‌ను అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో తరలించారు. అరెస్టు చేసిన జి యం పి ఎస్ రాష్ట్ర నాయకుడిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఎం జిల్లా, మండల నాయకులు భూక్య హరి నాయక్, సిహెచ్ ఎల్లయ్య పోలీసు స్టేషనుకు వెళ్లి గోవింద్‌ను పరామర్శించారు.